TGMUL/25/A1386

# తొలి అక్షరం

మా అక్షరమే - మీ అయుధంగా...

చైర్మన్& చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

www.tholiaksharam.com

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 02 సంచిక - 219 పేజీలు - 08 బుధవారం 02 జులై 2025

## నగరంలో జోరువానతో రోడ్లన్నీ జలమయం



### - ట్రాఫిక్ చిక్కుల్లో పడ్డ వాహనదారులు

**తొలి అక్షరం/హైదరాబాద్,జులై 1:**నగరంలో మరోసారి వర్షం బీభత్సం సృష్టిస్తుంది. నగరంలోని పలు ప్రాంతాల్లో అకస్మాత్తుగా కుండపోత వర్షాలు కురవడంతో రోడ్లన్నీ జలమయమయ్యాయి. ముఖ్యంగా జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, ఫిల్మ్ నగర్, కూకట్‌పల్లి, ఎల్బీ నగర్, మియాపూర్, అమీర్‌పేట, టోలిచౌకి, బీరంగూడ, పటాన్ చెరువు, బీహెచ్ఈఎల్, షేక్ పేట్, మెహిదీపట్నం, లంగర్ హౌస్, కోఠి, గచ్చిబౌలి, అత్తాపూర్ లాంటి ప్రాంతాల్లో వర్షానికి ట్రాఫిక్ తీవ్రంగా స్తంభించిపోయింది. అయితే, వర్షం కురవడంతో ఐటీ కారిడార్ లోని ఉద్యోగులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు. రోడ్లపైకి వరద నీరు వచ్చి చేరడంతో లోతట్టు ప్రాంతాలు మునిగిపోయింది. రోడ్లపైకి నీరు రావడంతో వాహనదారులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. వర్షానికి వాహనాలు స్లోగా ముందుకు కదలడంతో ట్రాఫిక్ జామ్‌లు ఏర్పడ్డాయి. మరి కొన్ని గంటల్లో తెలంగాణ వ్యాప్తంగా విస్తారంగా వర్షం కురిసే అవకాశం ఉందని ఐఎండీ తెలిపింది. ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటకు రావొద్దని అధికారులు సూచిస్తున్నారు. జీహెచ్ఎంసీ టాస్క్‌ఫోర్స్, డిజాస్టర్ రెస్పాన్స్ టీమ్‌లు రంగంలోకి దిగాయి.



# సిగాచీ పేలుడులో 51 మంది ఆహుతి...



☛మృతుల్లో ఆరుగురు తెలుగువారు ☛తెలుగు రాష్ట్రాల్లోనే ఇది అతిపెద్ద ప్రమాదం ☛బాంబుల్లా పేలిన రియాక్టర్లు.. కూలిన భవనాలు ☛అంతకంతకూ పెరుగుతున్న మృతుల సంఖ్య ☛ఒక్క పటాన్‌చెరు దవాఖానలోనే 37 మృతదేహాలు ☛మృతుల్లో ఆరుగురు తెలుగు రాష్ట్రాల వారు ☛ఇప్పటి వరకు 14 మృతదేహాల గుర్తింపు.. అప్పగింత ☛23 మృతదేహాలనుంచి డీఎన్ఏ శాంపిల్స్ సేకరణ ☛తమవారి కోసం కుటుంబసభ్యుల ఎదురుచూపులు ☛గల్లంతైన బిడ్డల జాడ చెప్పాలని చేతులెత్తి వేడుకోలు ☛గతంలో ఇలా జరిగిందా అన్నది ఆరా తీయండి ☛ప్రమాదస్థలిని పరిశీలించి....అధికారులతో సిఎం సమీక్ష ☛బాధ్యులపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరిక ☛మృతుల కుటుంబాలకు కోటి పరిహారం ఇప్పిస్తామని ప్రకటన

**తొలి అక్షరం/సంగారెడ్డి,జూలై 01:** సంగారెడ్డి జిల్లా పాశమైలారంలోని సిగాచి పరిశ్రమలో సోమవారం ఉదయం చోటు చేసుకున్న ప్రమాదం తెలుగు రాష్ట్రాల్లో విషాదం నింపింది. ఉమ్మడి రాష్ట్ర చరిత్రలోనే ఇది అతిపెద్ద ప్రమాదం. ప్రమాదంలో మృతి చెందిన వారి సంఖ్య 51కి పెరిగింది. శిథిలాలను మిగతావి 2లో

### ఎందరో కార్యకర్తల త్యాగం వల్లే

# ఈ స్థాయికి...

- కలసికట్టుగా పార్టీ విజయానికి కృషి
- బిజెపిలో పాత, కొత్త భేదం లేదు
- స్థానిక ఎన్నికల నుంచి విజయం నమోదు చేద్దాం
- యువత ,మహిళలు పార్టీలోకి రావాలి
- కాంగ్రెస్ ఫేక్ యూనివర్సిటీని ఎదుర్కొంటాం
- బిజెపి అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన రామచంద్రరావు



**తొలి అక్షరం/హైదరాబాద్,జులై 1:** ఎంతో మంది కార్యకర్తల త్యాగాల ఫలితంతోనే బీజేపీ ఈ స్థాయికి చేరుకుందని బీజేపీ నూతన రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు అన్నారు. తనకు రాష్ట్ర అధ్యక్ష పదవి ఇవ్వడం గర్వంగా భావిస్తున్నాను.. ప్రతి కార్యకర్త గర్వించాలి.. అందరం కలిసికట్టుగా పని చేద్దాం అని పిలుపునిచ్చారు. తాను పేరుకే అధ్యక్షుడిని.. నేనెప్పటికీ కార్యకర్తనే.. మీ సేవకుడినే పేర్కొన్నారు. పార్టీ అధ్యక్షుడిగా ఎన్నికయ్యాక మంగళవారం ఆయన బాధ్యతలు చేపట్టారు. కిషన్ రెడ్డి బాధ్యతలు అప్పగించారు. ఈ సందర్భంగా రామ్ మాట్లాడుతూ.. కార్యకర్తలే ఈ పార్టీకి నిజమైన సారథులు.. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో జనసంఘ్ అభ్యర్థి పోటీ చేస్తే వెయ్యి ఓట్లు మాత్రమే వచ్చాయి.. కమ్యూనిస్టు మిగతావి 2లో

# కమిషన్ల కోసమే కాళేశ్వరం నిర్మాణం

- నీళ్లు ఫామ్ హౌజ్‌కు.. నిధులు కెసిఆర్‌కు
- నిజామాబాద్ సభలో మంత్రి సీతక్క ఘాటు విమర్శలు



**తొలి అక్షరం/నిజామాబాద్,జులై 1:** బిఆర్ఎస్ ప్రభుత్వం కట్టిన మూడేళ్లకే కాళేశ్వరం కూలేశ్వరంగా మారిందని ఇంఛార్జీ మంత్రి సీతక్క ఎద్దేవా చేశారు. కేవలం కమిషన్ల కోసం కట్టిన ప్రాజెక్ట్ గురించి గొప్పలు చెప్పుకోవడం బిఆర్ఎస్ నేతలకు అలవాటుగా మారిందన్నారు. మంగళవారం నిజామాబాద్, జహీరాబాద్ పార్లమెంట్ ఉమ్మడి జిల్లాల కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో ఆమె మిగతావి 2లో

## కెసిఆర్ హయాంలోనే బనకచర్లకు శ్రీకారం

- గోదావరి జలాలను సీమకు తరలించే యత్నం
- పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చిన ఉత్తమ్



**తొలి అక్షరం/హైదరాబాద్,జూలై 01:** ఏపీ ప్రభుత్వం నిర్మించ తలపెట్టిన పోలవరం/బనకచర్ల లింక్ మిగతావి 2లో



## భూ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా రెవెన్యూ సదస్సులు

- దరఖాస్తులను పరిశీలించి పరిష్కరిస్తాం
- రెవెన్యూ అధికారులతో సమీక్షలో మంత్రి పొంగులేటి


**తొలి అక్షరం/హైదరాబాద్,జులై 1:** తెలంగాణలో భూసమస్యల పరిష్కారమే లక్ష్యంగా నిర్వహించిన రెవెన్యూ సదస్సులో వచ్చిన ప్రతి దరఖాస్తుపై మిగతావి 2లో

### పరిశోధనాభివృద్ధి, ఆవిష్కరణల్లో

# ప్రైవేటుకు ప్రోత్సాహం

- ఆర్‌డీఐలో ప్రైవేటు రంగ పెట్టుబడులకు వడ్డీరహిత ఫైనాన్సింగ్
- ఈ స్కీమ్‌కు రూ.లక్ష కోట్లు కేటాయింపునకు కేబినేట్ ఆమోదం
- జాతీయ క్రీడా విధానం -2025కు కేంద్ర క్యాబినెట్ ఆమోదం
- కేబినేట్ కీలక నిర్ణయాలు వెల్లడించిన మంత్రి అశ్వినీ వైష్ణవ్

**తొలి అక్షరం/న్యూఢిల్లీ,జూలై 01:** పరిశోధనా భివృద్ధి, ఆవిష్కరణల రంగంలో ప్రైవేటు రంగాన్ని ప్రోత్సహించ డమే లక్ష్యంగా పరిశోధన- అభివృద్ధి- ఆవిష్కరణ పథకానికి కేంద్ర కేబినేట్ ఆమోదం తెలిపింది. ఈ స్కీమ్‌కు రూ.లక్ష కోట్లు కేటాయింపునకు పచ్చజెండా ఊపింది. ఆర్‌డీఐలో ప్రైవేటు రంగ పెట్టుబడులను ప్రోత్సహించేందుకు తక్కువ వడ్డీ రేటు లేదా వడ్డీరహిత దీర్ఘకాలిక మిగతావి 2లో



# బనకచర్లపై బిఆర్ఎస్‌ది అలుపెరగని పోరాటం

### - ప్రభుత్వం మొద్దు నిద్ర వీడేలా చేసాం: హరీష్ రావు



**తొలి అక్షరం/హైదరాబాద్,జులై 1:**ఎపి నిర్మిస్తున్న అక్రమ ప్రాజెక్టు బనకచర్ల విషయంలో కాంగ్రెస్‌ను మొద్దు నిద్ర లేపింది బిఆర్ఎస్ పార్టీ అని మాజీ మంత్రి హరీష్‌రావు పేర్కొన్నారు. ప్రాజెక్టుకు పర్యావరణ అనుమతులు తిరస్కరించే వరకు అలుపెరుగని పోరాటం చేసింది బిఆర్ఎస్ పార్టీ అని తెలిపారు. గోదావరిలో 1000 టిఎంసిలు, కృష్ణాలో 500 టిఎంసిలు చాలు అని చెప్పిన రేవంత్‌కు.. మిగులు జలాల్లోనూ తెలంగాణకు వాటా ఉంటుందని జ్ఞానోదయం చేసింది బిఆర్ఎస్ పార్టీ అని పేర్కొన్నారు. అవే పాత అబద్దాలు ప్రచారం చేస్తున్న రేవంత్ రెడ్డి.. అపెక్స్ కౌన్సిల్ ఏర్పాటు చేయాలని ఇప్పటికీ ఎందుకు డిమాండ్ చేయడం లేదని ప్రశ్నిం చారు. చంద్రబాబు పట్ల రేవంత్‌రెడ్డి చూపుతున్న గురు భక్తికి ఇది నిదర్శనం కాదా..? అని నిలదీ శారు. జిడబ్ల్యూడిటి అవార్డు ప్రకారం, సిడబ్ల్యూసి అనుమతి పొందకుండా ఈఏసీ అనుమతి ఇవ్వదు అని తెలిపారు. ఎపి అనుమతుల కోసం సిడబ్ల్యూసికి వెళ్లే కంటే ముందే అపెక్స్ కౌన్సిల్‌కు వెళ్లాలనే సోయి కూడా లేదు రేవంత్‌రెడ్డికి లేదని విమర్శించారు. కనీస అవగాహన లేని వ్యక్తులు నీటి పారుదల శాఖ మంత్రిగా, ముఖ్యమంత్రిగా ఉండటం రాష్ట్రానికి పట్టిన దౌర్భాగ్యం అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. తొమ్మిదిన్నరేండ్ల బిఆర్ఎస్ పాలనలో ప్రస్తావనే మిగతావి 2లో



## ప్రముఖ ఇంద్రజాలికుడు బీవీ పట్టాభిరామ్ మృతి

### - గుండెపోటుతో మృతి చెందినట్లు వెల్లడి

**తొలి అక్షరం/హైదరాబాద్,జులై 1:** ప్రముఖ ఇంద్రజాలికుడు బీవీ పట్టాభిరామ్ మరణించారు. మంగళవారం హైదరాబాద్ లో ఖైరతాబాద్‌లోని స్వగృహంలో ఆయన మిగతావి 2లో

## ఇందిరమ్మ రాజ్యంతో మళ్లీ పాతరోజులు



### తెలంగాణ రైజింగ్ - 2047' లక్ష్యం దిశగా

# సమాయత్తం

☛సిఎస్‌తో మిషన్ కర్మయోగి బృందం భేటీ

☛లక్ష్యసాధనకు ముందుకు సాగాలని సూచన



**తొలి అక్షరం/హైదరాబాద్,జులై 1:** రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 'తెలంగాణ రైజింగ్ - 2047' లక్ష్యం దిశగా ప్రభుత్వ యంత్రాంగాన్ని సమాయత్తం చేసేందుకు విభాగాల వారీగా కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు అధికారులను ఆదేశించారు.మంగళవారం డా.బి.ఆర్.అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో కేంద్ర ప్రభుత్వ సంస్థ 'మిషన్ కర్మయోగి' అధికారుల బృందం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వ సీనియర్ ఐఎఎస్, ఐపిఎస్, ఐఎఫ్ ఎస్ అధికారులతో సమావేశం అయ్యింది. సమావేశంలో దేశ వ్యాప్తంగా అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలలో ప్రభుత్వ ఉద్యోగులు, అధికారులు, సిబ్బందికి వారిలో నైపుణ్యాభివృద్ధి పెంచేందుకు మిషన్ కర్మయోగి చేపట్టిన శిక్షణా కార్యక్రమాలను, కెపాసిటీ బిల్డింగ్ కమిషన్ అడ్మినిస్ట్రేషన్ సభ్యురాలు డాక్టర్ అల్కా మిట్టల్ వివరించారు. ఈ సందర్భంగా సి.ఎస్ మాట్లాడుతూ మిషన్ కర్మయోగి సహకారంతో మన రాష్ట్రంలో కూడా రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, అధికారులు, మిగతావి 2లో

## భూ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా రెవెన్యూ సదస్సులు

(మొదటి పేజీ తరువాయి)

సమగ్ర పరిశీలన ఉంటుందని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి స్పష్టం చేశారు. అన్నింటినీ పరిశీలించి పరిష్కరిస్తామని అన్నారు. మంగళవారం రెవెన్యూ అధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలన్న లక్ష్యంతో సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చినట్లు తెలిపారు. భూ సమస్యలను పరిష్కరించే లక్ష్యంతో ఏప్రిల్ 17 నుంచి జూన్ 20 వరకు దశల వారీగా రెవెన్యూ సదస్సులను నిర్వహించినట్లు వివరించారు. 594 మండలా ల్లో 10,226 రెవెన్యూ సదస్సులు నిర్వహించి తద్వారా వచ్చిన 8,27,230 దరఖాస్తుల్లో ఇప్పటి వరకు 7,98,528 దరఖాస్తుల డేటాను భూభారతి పోర్టల్‌లో నమోదు చేసినట్లు మంత్రి వివరించారు. మిగిలిన వాటిని కూడా ఒకటి రెండు రోజుల్లో పూర్తి చేస్తామన్నారు. సర్వే నంబర్లలో లోపాలు పీపీబీ, ఆర్వోఆర్, నాలా, ఆర్ఎస్ఆర్ సవరణ, అప్పీల్స్, కోర్టు కేసులు, పోడు భూములు తదితర 30 రకాల భూ సమస్యలకు చెందిన 8.27లక్షల దరఖాస్తులు వచ్చినట్లు మంత్రి పేర్కొన్నారు.

## బనకచర్లపై బిఆర్ఎస్‌ది అలుపెరగని పోరాటం

(మొదటి పేజీ తరువాయి)

రాని బనకచర్ల ప్రాజెక్టు, ఇప్పుడు ఎవరి అండ చూసుకొని ముందుకు వచ్చిందో తెలంగాణ ప్రజలకు తెలియదా..? అని ప్రశ్నించారు. రేవంత్‌రెడ్డి మౌనంగా ఉంటూ అందిస్తున్న సహకారం వల్లనే కదా బనకచర్ల వ్యవహారం ఇక్కడి దాకా వచ్చింది అని నిలదీశారు. తెలంగాణ నీటి హక్కుల విషయంలో అన్యాయం చేస్తూనే, లెక్కకు మించి అబద్దాలు ప్రచారం చేస్తూ.. బిఆర్ఎస్‌పై చేస్తున్న రేవంత్‌రెడ్డి క్షుద్ర రాజకీయాన్ని తెలంగాణ సమాజం గమనిస్తున్నదని, ఆయన తెలంగాణ వ్యతిరేక విధానాలను అసహ్యించుకుంటున్నదని పేర్కొన్నారు.

## ప్రముఖ ఇంద్రజాలికుడు బీవీ పట్టాభిరామ్ మృతి


(మొదటి పేజీ తరువాయి)

గుండెపోటుతో మరణించారు. ఆయన వయస్సు 75 సంవత్సరాలు. హిప్నాటిస్టుగా ఆయన పేరు పొందారు. బుధవారం ఉదయం 9 గంటలకు స్వగృహం వద్ద అభిమానుల సందర్శనార్థం పట్టాభిరామ్ పార్థివదేహాన్ని ఉంచుతారు. అనంతరం మధ్యాహ్నం 3.00 గంటలకు జూబ్లీహిల్స్ మహాప్రస్థానంలో ఆయన అంత్యక్రియలు నిర్వహిస్తామని కుటుంబ సభ్యులు వెల్లడించారు. వ్యక్తిత్వ వికాసంపై ఆయన పలు పుస్తకాలు రాశారు. ఆయనకు భార్య జయ, కుమారుడు ప్రశాంత్ ఉన్నారు. 1949లో బీవీ పట్టాభిరామ్ జన్మించారు. ఆయన స్వస్థలం తూర్పుగోదావరి జిల్లా. ఆయన తండ్రి పేరు రావ్ సాహెబ్ భావరాజు సత్యనారాయణ. కౌమారదశలో కాలి వైకల్యం కారణంగా.. ఆత్మన్యూనతా భావాన్ని జయించేందుకు ఇంద్రజాలికుడిగా, రచయితగా తనను తాను తీర్చిదిద్దుకున్నారు. కాకినాడలో ఉన్నత విద్యను ఆయన అభ్యసించారు. ఆ సమయంలో ఎంబేర్ రావు అనే ఇంద్రజాలికుడి వద్ద ఆ విద్యను ఆయన నేర్చుకున్నారు. ఒకటి రెండు టాలీవుడ్ చిత్రాల్లో సైతం ఆయన నటించారు.దాదాపు అర్థ శతాబ్దం పాటు ఆయన ఇంద్రజాలికుడిగా, సైకాలజీస్టుగా సమాజానికి సేవలందించారు. ఉస్మానియా యూనివర్సిటీ నుంచి సైకాలజీ, ఫిలాసఫీలో పోస్ట్ గ్రాడ్యుయేషన్ పట్టా పొందారు. అలాగే ఇదే యూనివర్సిటీ నుంచి యోగా, హిప్నోటిజనంలో పీహెచ్‌డీ చేశారు. భారత ఆహార సంస్థలో ఆయన ఉద్యోగిగా విధులు నిర్వహించారు. పలు పురస్కారాలను సైతం ఆయన అందుకున్నారు.

## ఇందిరమ్మ రాజ్యంతో మళ్లీ పాతరోజులు

### - యూరియా కోసం రైతుల పడిగాపులు: కెటిఆర్

**తొలి అక్షరం/హైదరాబాద్,జులై 1:**ఇందిరమ్మ రాజ్యం వచ్చింది.. ఆనాటి రోజులు తిరిగి తెచ్చిందని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ఎక్స్ వేదికగా విమర్శించారు.యూరియా కోసం కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి) మండలంలో రైతులు, మహిళలు బారులు తీరారని పేర్కొన్నారు. ఈ మేరకు యూరియా కోసం వందలాది మంది రైతులు ఇబ్బంది పడుతున్న వీడియోను కెటిఆర్ ఎక్స్‌లో పోస్టు చేశారు.మ ఇళ్లు కూల్చొద్దని, హైకోర్టు స్టే ఆర్డర్ ఉందని నిరుపేదలు నెత్తి నోరు మొత్తుకున్నా ఈ కాంగ్రెస్ ప్రభుత్వం కనికరం చూపకపోవడం అత్యంత దుర్మార్గం అని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ మండిపడ్డారు. రేవంత్‌రెడ్డి కొడంగల్లో రెడ్డికుంటని పూడ్చి మహల్ కట్టవచ్చు, ఆయన అన్న తిరుపతి రెడ్డికి దుర్గం చెరువు ఎఫ్‌టిఎల్‌లో ఇల్లు ఉండవచ్చు, రెవిన్యూ మంత్రి హిమాయత్ సాగర్‌లో ప్యాలసులు కట్టవచ్చు, చీఫ్ విప్ మహేందర్ రెడ్డి చెరువు నడుమ గెస్ట్ హౌస్ కట్టవచ్చు, కేవీపీ లాంటి పెద్దలు చెరువు బఫర్‌లో గెస్ట్ హౌసులు కట్టుకోవచ్చు?పెద్ద బిల్డర్లు సిఎంకు లంచం ఇచ్చి మూసి నదిలోనే అపార్ట్‌మెంట్స్ కట్టుకోవచ్చు, కానీ సిఎం రేవంత్‌రెడ్డికి, హైడ్రాకు ఇవేవి కనబడవు అని మండిపడ్డారు. బుల్డోడర్‌రాజ్, కాంగ్రెస్ ఫెయిల్డ్ తెలంగాణ హ్యాష్ ట్యాగ్‌తో కెటిఆర్ ట్వీట్ చేశారు.



## సిగాచీ పేలుడులో 51 మంది ఆహుతి..

(మొదటి పేజీ తరువాయి)

తొలగిస్తున్న కొద్దీ కార్మికులు, సిబ్బంది మృతదేహాలు వెలికి వస్తూనే ఉన్నాయి. ప్రమాదంలో 36 మంది మరణించినట్టు మంగళవారం సాయంత్రం అధికారులు ప్రకటించారు. ఇప్పటి వరకు 14 మందిని గుర్తించి వారి కుటుంబ సభ్యులకు అప్పగించారు. మిగతా వారిని గుర్తించాల్సి ఉన్నది. మరోవైపు, తమ వారు బతికున్నారో, లేదో తెలియక బాధిత కుటుంబ సభ్యులు నరకం అనుభవిస్తున్నారు. మృతుల్లో ఎక్కువమంది బీహార్, ఉత్తరప్రదేశ్, ఒడిశా, తమిళనాడు రాష్ట్రాలకు చెందినవారే. **అంతకంతకూ పెరిగిన సంఖ్య...** సిగాచి పరిశ్రమలో మృతి చెందిన వారి సంఖ్య అంతకంతకూ పెరుగూ వచ్చింది. ఇప్పటి వరకు 51మంది మృతి చెందినట్టు తెలిసింది. ప్రభుత్వం నుంచి దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉన్నది. సోమవారం ప్రమాదం జరగడానికి ముందు మొదటి షిఫ్టుకు 143 మంది కార్మికులు హాజరయ్యారు. వీరిలో కార్మికులతోపాటు అడ్మినిస్ట్రేషన్ సిబ్బంది కూడా ఉన్నారు. వారు విధుల్లో ఉండగా ఉదయం 9.18 గంటల ప్రాంతంలో కంపెనీలో ఒక్కసారిగా భారీ పేలుడు సంభవించింది. పేలుడుతో ప్రొడక్షన్ ప్రాంతం, ల్యాబ్స్ ఇతర భవనాలు కూలిపోయాయి. పేలుడు ధాటికి పక్కనే ఉన్న మూడంతస్తుల అడ్మినిస్ట్రేషన్ భవనం కుప్పకూలింది. ఈ ప్రమాదంలో తొలిరోజున 12 మంది మృతి చెందినట్టు అధికారులు ప్రకటించారు. ఎన్‌డీఆర్ఎఫ్, ఎస్‌డీఆర్ఎఫ్ బృందాల సహాయక చర్యలు కొనసాగుతూనే ఉన్నాయి. మంగళవారం ఎన్‌డీఆర్ఎఫ్ బృందాలు పెద్ద సంఖ్యలో మృతదేహాలను వెలికితీశాయి. ఇప్పటి వరకు 51 మంది చనిపోయినట్టు తెలుస్తున్నా, ఈ సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉన్నదని అక్కడి పరిస్థితులను బట్టి తెలుస్తున్నది. వేర్వేరు దవాఖానల్లో 34 మంది చికిత్స పొందుతున్నారు. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి మంగళవారం సిగాచి పరిశ్రమను సందర్శించి ప్రమాదం వివరాలు అడిగి తెలుసుకున్నారు. పటాన్‌చెరు దవాఖానలో క్షతగ్రాతులను, బాధిత కుటుంబాలను ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పరామర్శించారు. సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ సిగాచి పరిశ్రమను సందర్శించారు. ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే ఇలాంటి ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని జాన్‌వెస్లీ ఆరోపించారు. **మృతుల్లో ఆరుగురు తెలుగువారు..** ప్రమాదంలో మృతి చెందిన వారిలో 14 మంది మృతదేహాలను అధికారులు గుర్తించారు. వీరిలో ఆరుగురు తెలుగు రాష్ట్రాలకు చెందినవారు ఉన్నారు. జీవీ నాగేశ్వర్‌రావు(మంచిర్యాల), నిఖిల్‌కుమార్(కడప), పోలిశెట్టి ప్రసన్న(తూర్పుగోదావరి), బోరిగుట్ట హేమచందర్ (వేటువంక,చిత్తూరు), శ్రీరమ్య(కడప), దాసరి సునీల్‌కుమార్ (ప్రకాశం) ఉన్నారు. వీరి మృతదేహాలు కుటుంబసభ్యులకు అప్పగించారు. అలాగే, నాగజిత్ తివారి(ఒడిశా), శశిభూషణ్ అలియాస్ అభిషేక్‌కుమార్(బీహార్), జగన్‌మోహన్(ఒడిశా), రాంసింగ్ రాజ్‌బార్(నగరా,ఉత్తర్‌ప్రదేశ్), రుక్సానా ఖాతూన్(బీహార్), నిఖిల్‌కుమార్‌రెడ్డి(కడప), మనోజ్‌రౌత్(యూపీ), డోలా గోవింద్ సాహు(ఒడిశా), రాజ్‌కుమార్(బీహార్) మృతదేహాలను వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. **డీఎన్ఏ శాంపుల్స్ సేకరణ...** సిగాచి ప్రమాదంలో మృతి చెందిన వారి మృతదేహాలు 70 నుంచి 90 శాతం కాలిపోవడంతో వాటి గుర్తింపు అధికారులకు సవాలుగా మారింది. దీంతో డీఎన్ఏ పరీక్ష ద్వారా మృతదేహాలను గుర్తించాలని అధికారులు నిర్ణయించారు. మంగళవారం పటాన్‌చెరు ప్రభుత్వ దవాఖానలోని మార్చురీలో ఉన్న 23 మృతదేహాల నుంచి హైదరాబాద్ ఎఫ్ఎస్ఎల్ ల్యాబరేటరీ సిబ్బంది డీఎన్ఏ శాంపిల్స్ సేకరించారు. బాధిత కుటుంబాల శాంపిల్స్‌ను సైతం తీసుకున్నారు. ఫలితాలు వచ్చేందుకు రెండు రోజులు పట్టే అవకాశం ఉన్నది. **జాడలేని కంపెనీ యాజమాన్యం...** సిగాచి పరిశ్రమలో అతిపెద్ద ప్రమాదం జరిగి పెద్ద సంఖ్యలో కార్మికులు మృతి చెందినా కంపెనీ ప్రతినిధులు ఎవరూ సంఘటన స్థలానికి రాలేదు. దీంతో కంపెనీ ప్రతినిధులు తీరుపై అటు అధికారులు ఇటు బాధిత కుటుంబ సభ్యులు తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. సీఎం రేవంత్‌రెడ్డి నిర్వహించిన సమీక్ష సమావేశంలో కంపెనీ ప్రతినిధుల గురించి ఆరా తీయగా ఎవరూ రాలేదని అధికారులు సమాచారం చెప్పారు. దీంతో కంపెనీ తీరుపై సీఎం, మంత్రి శ్రీధర్‌బాబు తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. సిగాచి పరిశ్రమ యాజమాన్యం నిర్లక్ష్య వైఖరిపై కార్మిక సంఘాలు, కార్మికులు తీవ్రంగా మండిపడుతున్నారు.

## ఎందరో కార్యకర్తల త్యాగం వల్లే ఈ స్థాయికి...

(మొదటి పేజీ తరువాయి)

పార్టీ గెలిచింది.. ఆనాడు జనసంఘ్ పార్టీ కార్యాలయంలో కార్యకర్తలు టపాసులు కాల్చారు.. ఇదేందని కమ్యూనిస్టులు అడిగితే గత ఎన్నికల కంటే ఎక్కువ ఓట్లు వచ్చాయని సంబురాలు చేసుకుంటున్నామని చెప్పారు.. ఇవాళ అదే ఉత్సాహంతో తెలంగాణలో 8 ఎమ్మెల్యే, 8 ఎంపీ, 3 ఎమ్మెల్సీ సీట్లను కైవసం చేసుకున్నామని రామచందర్ రావు తెలిపారు. అయితే, పార్టీ కోసం సైకిల్ పై రాష్ట్రమంతటా తిరుగుతూ ఎంతో కష్టపడ్డామని టీబీజేపీ చీఫ్ రామచందర్ రావు పేర్కొన్నారు. బీజేపీ ఈ స్థాయికి వచ్చిందంటే.. ఎంతో మంది కార్యకర్తలు, నాయకులు త్యాగాలున్నాయి.. మీ చెమట కష్టంతోనే బీజేపీ ఎదిగింది.. అందరి ఆశీస్సులతో నేను రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నికవడం గర్వంగా ఉంది.. ప్రపంచంలోనే అతి పెద్ద పార్టీకి రాష్ట్ర అధ్యక్షుడిగా ఎంపిక కావడం చాలా సంతోషంగా ఉందన్నారు. నక్సలైట్ల తూటాలకు బలైన బీజేపీ నాయకుల బలిదానాల వల్లే పార్టీ ఈ స్థాయికి ఎదిగింది.. బీజేపీ మాస్ క్యాడర్ పార్టీ, సిద్ధాంత బలమున్న పార్టీ.. కలిసికట్టుగా గోల్కొండ కోటపై కాషాయ జెండా ఎగరేద్దామని తెలిపారు. బీజేపీలో కొత్త, పాత అనే పంచాయతీ లేదు.. నది ప్రవహించాలంటే కొత్త నీరు రావాల్సిందే అన్నారు. తెలంగాణ యువత రాజకీయాల్లోకి రావాల్సిందే అని రామచందర్ రావు పిలుపునిచ్చారు. ఇక, యువకులారా.. మహిళలారా.. బీజేపీలోకి రండి అంటూ రామచందర్ రావు పిలుపునిచ్చారు. 33 శాతం రిజర్వేషన్ల అమలుతో మహిళలకు ఎన్నో అవకాశాలు రాబోతున్నాయి.. తెలంగాణ ప్రజలు బీజేపీ వైపు చూస్తున్నారు.. పంచాయతీ నుంచి పార్లమెంట్ వరకు గెలుపే లక్ష్యంగా పని చేస్తాను.. బీఆర్ఎస్, కాంగ్రెస్ వాట్సాప్ యూనివర్శిటీలను పెట్టుకుని ఫేక్ న్యూస్ ను ట్రోలింగ్ చేస్తున్నారు.. స్వామి వివేకానంద చెప్పిన మాటలను గుర్తు తెచ్చుకుని పోరాడుదాం.. మీకు దమ్ముంటే.. నేరుగా ఎదురుగా పోరాడదాం.. నేను క్రిమినల్ లాయర్ ను.. ఫేక్ న్యూస్ సూత్రధారులను బోనులో నిలబెట్టేందుకూ వెనుకాడనని తేల్చి చెప్పారు. రామచంద్రరావు సౌమ్యుడినే.. యుద్ధంలోకి దిగితే యోధుడినే.. కత్తి దూయడంలో ముందుంటానని చెప్పుకొచ్చారు. ఇక, తెలంగాణ ప్రజల తరపున అలుపెరుగని పోరాటం చేస్తానని తెలంగాణ కమలం పార్టీ అధినేత తెలిపారు. రాష్ట్ర అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన అనంతరం నిర్వహించిన సభలో ఆయన మాట్లాడారు. ప్రధాని మోదీ, అమిత్ షా, జేపీ నడ్డా, బీఎల్ సంతోష్ తదితరులు నాయకత్వంలో వారి సహకారంతో ముందుకెళ్తామన్నారు. 14 కోట్ల సభ్యత్వాలతో ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీగా భాజపా ఉంది. అలాంటి రాజకీయ పార్టీ రాష్ట్ర శాఖకు అధ్యక్షుడినయ్యా. తెలంగాణ అధ్యక్షుడిగా నన్ను ప్రకటించడం గర్వంగా భావిస్తున్నా. కార్యకర్తగానే పనిచేస్తా. పార్టీలో నాయకులంతా సమష్టిగా పనిచేస్తారు. కొత్తపాత తేడా లేదు.. ఎవరైనా భాజపాలో చేరినప్పటి నుంచే పార్టీ వ్యక్తులు. కొత్తనీరు రావాలి. యువత, మహిళలు భాజపాలో చేరాలి. పార్టీని బలపరచాలి. స్థానిక ఎన్నికల్లో విజయం సాధించాలి. కాంగ్రెస్ పార్టీ ఫేక్ న్యూస్ యూనివర్సిటీ నడుపుతోంది. భాజపా నేతలను ట్రోల్ చేస్తున్నారు. రామచందర్‌రావు సౌమ్యుడు కాదు. 14 సార్లు జైలుకు వెళ్లి వచ్చా. విద్యార్థుల కోసం పోరాడి పోలీసుల దెబ్బలు తిన్నాను. ప్రజాస్వామిక పద్ధతిలో ప్రభుత్వంపై పోరాటం చేస్తాను. తెలంగాణ ప్రజల కోసం పోరాడతాను. ప్రజలు, కార్యకర్తలు, నేతలు కలిసి రావాలి' అని రామచందర్‌రావు అన్నారు. కార్యక్రమంలో కిషన్ రెడ్డి, లక్ష్మణ్, ఈటెల, డికె అరుణ, తదితరులు పాల్గొన్నారు.

## కమిషన్ల కోసమే కాళేశ్వరం నిర్మాణం

(మొదటి పేజీ తరువాయి)

మాట్లాడారు. బిఆర్ఎస్ పార్టీ రాష్ట్రాన్ని నాశనం చేసిందని దుయ్యబట్టారు. 2014 తెలంగాణ నూతన రాష్ట్రం ఏర్పడిన తర్వాత బిఆర్ఎస్ పార్టీ నిధులు, నియామకాలు అని చెప్పి నిధులన్నింటిని కెసిఆర్ కుటుంబసభ్యులు నీళ్లన్నీ ఫాంహౌస్ లోకి తరలించారని ఆరోపించారు. వరి వేస్తే రైతులకు ఉరి పడ్డట్టేనని అన్నారని, కానీ నేడు కాంగ్రెస్ ప్రభుత్వం సన్నబియ్యం పండించిన రైతులకు రూ 500 బోనస్ ఇస్తుందని ప్రశంసించారు. దేశంలో ఎక్కడ లేని విధంగా రాష్ట్రంలోని పేద ప్రజలకు ఉచితంగా సన్న బియ్యం అందిస్తుందని, అలాగే 200 యూనిట్ల వరకు ఉచితంగా ఇళ్లకు కరెంట్ ఇస్తోందని కొనియాడారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కేవలం పదేళ్లలో కేవలం 60 వేల ఇళ్లు మాత్రమే మంజూరు చేసిందని, అందులో సగానికి పైగా బిల్లులు ఇవ్వలేదని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసిందని, కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలన్నీ ప్రజల్లోకి వెళ్లే విధంగా ప్రతికార్యకర్త కృషి చేయాలని సూచించారు. ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు గ్రూపు రాజకీయాలు పక్కన పెట్టి పార్టీ కోసం పనిచేయాలని తెలిపారు. గ్రూపు రాజకీయాలతో పార్టీ స్థాయి తగ్గిపోతుందని కార్యకర్తలు, నాయకులను హెచ్చరించారు. ఈ నెల 4 వ తేదిన ఎఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే నూతన పిసిసి నియామకం తర్వాత మొదటి సారిగా రాష్ట్రానికి వస్తున్నారని తెలిపారు. అందుకు ప్రతి నియోజకవర్గం నుంచి పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు రావాలని పిలుపు ఇచ్చారు. ఆ రోజు ప్రతి కాంగ్రెస్ నాయకులకు, పార్టీ దిశ నిర్దేశర చేస్తారని తెలిపారు. అందుకే ప్రతి నియోజక వర్గ ఇంఛార్జీలు తమ పరిధి గ్రామ, మండల, జిల్లా స్థాయి నాయకులు తరలి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిలు, ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులు, కార్పొరేషన్ ఛైర్మన్లు సురేశ్ షెట్కార్, సుదర్శన్ రెడ్డి, జీవన్ రెడ్డి, భూపతిరెడ్డి, ఈరవత్రి అనిల్, మదన్ మోహన్, లక్ష్మీ కాంతారావు, సంజయ్, బల్మూరి వెంకట్, వీరం బొజ్జ, బండి రవి తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రైజింగ్ - 2047 ' లక్ష్యం దిశగా సమాయత్తం

(మొదటి పేజీ తరువాయి)

సిబ్బందికి పలు శిక్షణ కార్యక్రమాలు చేపట్టేందుకు ఆయా శాఖల వారీగా తగు కార్యాచరణ రూపొందించాలని అధికారులను ఆదేశించారు. అధికారులు, సిబ్బందికి ఈ కార్యక్రమం చాలా ప్రయోజనకరంగా ఉంటుందని తద్వారా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పథకాలు సమర్థవంతంగా అమలైయ్యిందుకు ఈ శిక్షణా కార్యక్రమాలు ఉపయోగపడుతాయని అన్నారు. ఇదివరకే తెలంగాణ రాష్ట్రంలో డా.మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ, తెలంగాణ పోలీస్ అకాడమీ, ఫారెస్ట్ అకాడమీ, ఎక్సైజ్ అకాడమీ తదితర సంస్థలు సమర్థవంతంగా పలు శిక్షణా కార్యక్రమాలు చేపట్టి ప్రభుత్వ సిబ్బందికి అధికారులకు మార్గనిర్ధేశనర చేస్తూన్నాయని సి.ఎస్ తెలిపారు. ఈ సమావేశంలో సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో మీడియా అకాడమీ తరపున ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులకు ప్రత్యేక శిక్షణా కార్యక్రమాలు చేపట్టామని ప్రత్యేక కమిషనర్ సిహెచ్ ప్రియాంక వివరించారు. అదే విధంగా సమాచార శాఖ అధికారులకు, సిబ్బందికి కూడా వృత్తి నైపుణ్యం పెంచే శిక్షణా కార్యక్రమాలు చేపడుతామని ఆమె తెలిపారు. శుసంవర్ధక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సబ్యసాచి ఘోష్, హోంశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రవి గుప్తా, పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి ఎన్. శ్రీధర్, రెవెన్యూ ముఖ్య కార్యదర్శి మహేష్ దత్ ఎక్కా, జిఎడి కార్యదర్శి రఘునందన్ రావు, రెవెన్యూ కార్యదర్శి డి.ఎస్. లోకేష్ కుమార్, పిసిసిఎఫ్ సువర్ణ, మహిళా సంక్షేమ కార్యదర్శి అనితా రామచంద్రన్, హెచ్ఎండిఎ మెట్రోపాలిటన్ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, సెర్ప్ సిఇఒ దివ్య, హౌసింగ్ ప్రత్యేక కార్యదర్శి వి.పి. గౌతమ్, సమాచార పౌర సంబంధాల శాఖ ప్రత్యేక కమిషనర్ సిహెచ్ ప్రియాంక తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## పరిశోధనాభివృద్ధి, ఆవిష్కరణల్లో ప్రైవేటుకు ప్రోత్సాహం

(మొదటి పేజీ తరువాయి)

ఫైనాన్సింగ్ లేదా రీఫైనాన్సింగ్ అందించడమే ఈ పథకం లక్ష్యమని కేంద్రం పేర్కొంది. ప్రైవేట్ రంగం నిధుల విషయంలో ఎదుర్కొనే అడ్డంకులు, సవాళ్లను అధిగమించేందుకు దీన్ని డిజైన్ చేసినట్లు తెలిపింది. ప్రధానమంత్రి అధ్యక్షతన ఉన్న అనుసంధన్ జాతీయ పరిశోధనా ఫౌండేషన్ పాలక మండలి.. ఆర్‌డీఐ పథకానికి దిశానిర్దేశర చేస్తుందని పేర్కొంది. కేంద్ర క్యాబినెట్ నిర్ణయాలను కేంద్ర సమాచార ప్రసార శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ మీడియాకు వెల్లడించారు. కేంద్ర క్యాబినెట్ మంగళవారంనాడు పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. రూ.3 లక్షల కోట్లకు పైగా విలువచేసే పలు కీలక పథకాలకు ఆమోదం తెలిపింది. రూ.1.07 లక్షల కోట్లతో ఈ పథకాన్ని అమలు చేస్తారు. ఇది మ్యాన్యుఫ్యాక్చరింగ్-డ్రైవెన్ ఎకానమీకి కీలక గ్రోత్ ఇంజన్ అని గత బ్జడెట్‌లో వైష్ణవ్ ప్రకటించారు. దేశంలో క్రీడా మౌలిక సదుపాయాలు పెంచడం, క్రీడాకారుల సమగ్రాభివృద్ధే లక్ష్యంగా జాతీయ క్రీడా విధానం -2025కు కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. దీంతో పాటు ఉపాధి ఆధారిత ప్రోత్సాహకాల పథకానికి పచ్చజెండా ఊపింది. తద్వారా తయారీ రంగంలో ఉపాధి కల్పించే పరిశ్రమలకు ప్రోత్సాహం ఇవ్వనుంది. రెండేళ్ల కాలపరిమితిపై రూ.99,446 కోట్లతో ఉపాధి ఆధారిత ప్రోత్సాహక (ఇఒఎ) పథకానికి మంత్రివర్గం ఆమోదం తెలిపింది. అలాగే, తమిళనాడులోని పరమ కుడి-రామనాథపురం హైవే నాలుగు లేన్‌ల విస్తరణకు ఆమోదం తెలిపిన క్యాబినెట్.. ఈ ప్రాజెక్టు కింద 46.7 కి.మీల పొడవైన రహదారి నిర్మాణానికి రూ.1853 కోట్ల వ్యయం చేయనుంది. గత దశబ్దా కాలంలో భారతదేశం క్రీడారంగంలో సాధిస్తున్న వృద్ధిని దృష్టిలో ఉంచుకుని జాతీయ క్రీడా విధానం-2025కు క్యాబినెట్ ఆమోదం తెలిపింది. ప్రతిభావంతులైన క్రీడాకారులను అట్టడుగు స్థాయి నుంచి ఉన్నత స్థాయికి తీసుకు వెళ్లడం, కోచింగ్ అవకాశాలు పెరుగుపరచడం, దేశంలోని క్రీడా సదుపాయాలను పటిష్టం చేయడం వంటికి ఈ పథకం ప్రధాన ఉద్దేశాలు. 46.7 కిలోమీటర్ల పొడవైన ఈ రహదారి నిర్మాణానికి రూ.1,853 కోట్లు వ్యయం చేయనుంది

## కెసిఆర్ హయాంలోనే బనకచర్లకు శ్రీకారం

(మొదటి పేజీ తరువాయి)

ప్రాజెక్ట్‌పై ప్రతిపక్షాలు బాధ్యతా రాహిత్యంగా మాట్లాడుతున్నాయని తెలంగాణ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి విమర్శించారు. పోలవరం-బనకచర్లపై కేంద్రానికి మన అభ్యంతరాలను తెలిపామని తెలంగాణ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి చెప్పారు. బనకచర్ల ప్రాజెక్టు గోదావరి వాటర్ ట్రిబ్యునల్ తీర్పునకు వ్యతిరేకమని వాదించామన్నారు. ఏపీ ప్రభుత్వం చేసిన బనకచర్ల ప్రాజెక్టు ప్రతిపాదనను కేంద్రం వెనక్కి పంపిన నేపథ్యంలో మంత్రి ఉత్తమ్ ప్రజాభవన్‌లో పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. 'పోలవరం, ధవళేశ్వరానికి కలిపి ఏపీ 484 టీఎంసీలకు మించి వాడుకోరాదు. పోలవరం నుంచి నీటి ఎత్తిపోతల కోసం 2 టన్నెల్ నిర్మాణాలు ప్రతిపాదించారు. రోజుకు 20వేల క్యూసెక్కులు తరలించేలా 2 టన్నెల్స్ ప్రతిపాదన పెట్టారు. కేసీఆర్ సీఎంగా ఉన్నప్పుడే బనకచర్ల ప్రాజెక్టుకు అంకురార్పణ జరిగింది. కృష్ణా గోదావరి జలాల్లో గత పదేళ్లలో రాష్ట్రానికి అన్యాయం జరిగింది. గోదావరి జలాలను సీమకు తరలిస్తుంటే కేసీఆర్ నోరెత్తలేదని మంత్రి ఉత్తమ్ అన్నారు. మంగళవారం ప్రజా భవన్‌లో బనకచర్లపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లతోపాటు ఉన్నతాధికారులు హాజరయ్యారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. కృష్ణా నదిలో ఏపీకి ఎక్కువ నీళ్లు ఇచ్చేందుకు గత ప్రభుత్వం ఒప్పుకొని తెలంగాణ రాష్ట్రానికి బీఆర్ఎస్ తీరని ద్రోహం చేసిందని మండిపడ్డారు. గోదావరి జలాలను రాయలసీమకు తరలించేందుకు బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రయత్నాలు మొదలయ్యాయిని ఆయన గుర్తు చేశారు. అంతేకాకుండా తమ ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తున్నారంటూ బీఆర్ఎస్ పార్టీ నేతలపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మండిపడ్డారు. అయితే బనకచర్ల ప్రాజెక్ట్ నిర్మాణాన్ని అడ్డుకునేందుకు తాము చేసిన ప్రయత్నం ఫలించిందన్నారు. తమ వాదనతో కేంద్రం ఏకీభవించిందని స్పష్టం చేశారు. ఏపీ ప్రభుత్వం పంపిన బనకచర్ల లింక్ ప్రాజెక్ట్ ప్రతిపాదనను కేంద్రం వెనక్కి పంపిందన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా డాక్టర్స్ డే వేడుకలు

● శాలువాతో సన్మానం చేసిన లయన్స్ అధ్యక్షులు తంగేళ్లపెల్లి మల్లికార్జున చారి





**పెద్ద వంగర జులై 1(తొలి అక్షరం):** మండలం లోని వడ్డేకొతపెల్లి గ్రామం లో ఆయుష్మాన్ ఆరోగ్య మందీర్ లో జరిగిన లయన్స్ క్లబ్ నూతన అధ్యక్షులుగా ఎన్నికైన తంగేళ్ల పెల్లి మల్లికార్జున చారి ఆధ్వర్యంలో డాక్టర్స్ డే ను పురస్కరించుకొని వివిధ కార్యక్రమాలు నిర్వహించి ఉత్తమ డాక్టర్లుగా మండలంలో ఎంపికైన ప్రభుత్వ ఆయుర్వేద వైద్యులు రవికుమార్. పల్లె దవాఖాన ఎం ఎల్ ఎచ్ పి డాక్టర్ రాజకుమార్. సీనియర్ ఆర్.ఎం.పి.గుల్లపెల్లి సదానందం , ఎస్కె సలీం. గార్లను ఘనంగా సన్మానం చేయడం జరిగింది ఈ సందర్భంగా ఆయుర్వేద డాక్టర్ రవి కుమార్ మాట్లాడుతూ వైద్యం అంటే ఓ వృత్తిగా కాకుండా మనుషులిని బ్రతికించె ఓ మహా శక్తిగా ప్రజలకు సేవా చేస్తున్న మాకు దేవుడు ఇచ్చేనా వరముగా భవిస్తున్నాము అన్నారు లయన్స్ క్లబ్ అధ్యక్షులు మల్లికార్జున చారి. మాట్లాడుతూ మండలంలో లయన్స్ క్లబ్ ద్వారా అనేక సామాజిక సేవా కార్యక్రమాలు ఆరోగ్య సమస్యలకు సంబంధించిన పరీక్షలు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఉత్తమ సేవలందించిన వైద్యులను సన్మానించుకోవడం లైన్స్ క్లబ్ ఆనవాయితీ అని తెలిపారు కార్యక్రమంలో చార్టెడ్ ప్రెసిడెంట్ ఎదునూరి శ్రీనివాస్. లయన్స్ క్లబ్ కోశాధికారి ఎడవల్లి మధుసూదన్ రెడ్డి.సభ్యులు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ముత్తినేని శ్రీనివాస్. మాజీ ఉపసర్పంచ్ మొర్రిగాడుదుల శ్రీనివాస్.సుభాష్ చంద్రబోస్.అనపురం రవి. తదితరులు పాల్గొన్నారు

# మొగిలిగిద్దలో ఘనంగా ఎల్లమ్మ తల్లి బోనాల ఉత్సవాలు

● అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు వై.రవీందర్ యాదవ్ ● బుగ్గ కృష్ణ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన వై. రవీందర్ యాదవ్



**తొలి అక్షరం/ఫరూఖ్ నగర్, జులై 01:** రంగారెడ్డి జిల్లా ఫరూఖ్ నగర్ మండలం మొగిలిగిద్ద గ్రామంలో మంగళవారం శ్రీ ఎల్లమ్మ తల్లి బోనాల ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఇందులో భాగంగానే బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు నాయకుడు వై. రవీందర్ యాదవ్ దేవాలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి తీర్థ ప్రసాదాలను పొందారు. తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలలో బోనాల ఉత్సవాలకు ప్రత్యేక స్థానం ఉందని, ప్రతి యేటా ఆషాడ మాసంలో గ్రామదేవతలకు బోనాలను సమర్పించి మొక్కులు తీర్చుకోవడం ఆనవాయితీ అని పేర్కొన్నారు. దేవాలయం ప్రాంగణం వద్ద గ్రామ బీఆర్ఎస్ నాయకుడు బుగ్గ కృష్ణ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. భక్తుల కోసం పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని ఈ సందర్భంగా కొనియాడారు.ఈ కార్యక్రమంలో జడ్పీ మాజీ వైస్ చైర్మన్ ఈట గణేష్, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు లక్ష్మణ్ నాయక్, నాయకులు వీరేశం గుప్తా, రాయికల్ వెంకట్ రెడ్డి, రవి గౌడ్, నగరం శ్రీను, గ్రామ బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రామన్నపేట నియోజకవర్గం తప్పకుండా ఏర్పాటు చేయాలి


● అఖిలపక్ష నాయకులు రామన్నపేట



**తొలి అక్షరం/రామన్నపేట జులై 1:** రామన్నపేట నియోజకవర్గం ఏర్పడాలని మండల కేంద్రంలో మల్లికార్జున ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన నియోజకవర్గ సాధన సమితి రెండవ సమావేశానికి రెబ్బసు రాములు అధ్యక్షతన వహించగా అఖిలపక్ష నాయకులు మాట్లాడుతూరామన్నపేట నియోజక వర్గం 1952లో ఏర్పడినది నాటి నుంచి రామన్నపేట నియోజకవర్గంలో వలిగొండమోత్కూరు ఆత్మకూరు గుండాల మండలాలు ఉండేవిఈ ప్రాంతాన్ని పరిపాలించిన నాయకుల్లో ఈ ప్రాంతం నుంచి ఎమ్మెల్యేలుగా మంత్రులుగా అయినారు ఈ ప్రాంతానికి అభివృద్ధి కార్యక్రమాలు చేసినారు రామన్నపేట మండల కేంద్రంలో నాడు అన్ని రకాల సౌకర్యాలు ఉండేవి రామన్నపేట నియోజకవర్గం గొప్ప నాయకులు అభివృద్ధి పథంలో నడిపినారు రామన్నపేట నియోజకవర్గం 2009లో మన ప్రాంత నాయకులు ఢిల్లీ వరకు పోరాటం చేసిన మన పోరాటం ఒక పీడకల లాగా మనకు మెలిగింది మన మండలంలో వివిధ పార్టీలకు సంబంధించిన గొప్ప పోరాట యోధులు గొప్ప లీడర్లు ఉన్నారు ఢిల్లీ వరకు వెళ్లి పోరాటం చేసిన దురదృష్టం మనల్ని వెంటాడుతూ నియోజకవర్గం మన నుండి విడిపోయి నకిరేకల్ లో కలిసినది నాటి నుంచి రామన్నపేట నియోజకవర్గం కాస్త మండలం గా మారినది ఆ తర్వాత 100 పడకలు కావలసిన హాస్పిటల్ రికార్డుల్లో కమ్యూనిటీ హెల్త్ సెంటర్ గా బోర్డులో మాత్రం ఏరియా హాస్పిటల్ గా కొనసాగుతున్నది రామన్నపేట మండలానికి రావలసిన రెవిన్యూ డివిజన్ డీఎస్పీ ఆఫీసు వివిధ రకాల ఆఫీసులు ఇతర ప్రాంతాలకు తరలిపోయినవి మన నాయకులు పోరాటం చేసిన అదృష్టం మనకు కలిసి రాలేదుఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎస్కే చాంద్ బిజెపి రాష్ట్ర నాయకులు కన్నెకంటి వెంకటాచారిబీజేవైఎం నాయకులు లక్ష్మణ్ టిపిసిసి రాష్ట్ర నాయకులు వనం చంద్రశేఖర్రామన్నపేట పట్టణ అధ్యక్షులు జమీరుద్దీన్ కాంగ్రెస్ పార్టీ మాజీ వార్డు మెంబర్ గొలుసుల ప్రసాద్కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలంగాణ ఉద్యమ నాయకులు బొడ్డుపల్లి లింగయ్యటిడిపి మండల అధ్యక్షులుఎండి ఫజల్ టిడిపి నాయకులు పోష బోయిన. మల్లేశం రామన్నపేట పట్టణ టిడిపి అధ్యక్షులు రాములు డీఎస్పీ జిల్లా అధ్యక్షులు నల్ల. నరేందర్ మండల అధ్యక్షులు బందేల .అశోక్ డి.ఎస్.పి నాయకులు మల్లేశం శేఖర్కిరణ్ కుమార్ సిపిఐ జిల్లా కౌన్సిల్ ఎర్ర రమేష్ గౌడ్.సిపిఐ నాయకులు శ్రీరామోజు నరసింహాచారి సిపిఎం నాయకులు ఎస్.కె మన్సూర్రామన్నపేట మాజీ ఉపసర్పంచ్ తెలంగాణ ఉద్యమ నాయకులు గంగాపురం యాదయ్యప్రజా పోరాటాల సమితి మండల అధ్యక్షుడు వరి కప్పల గోపాల్ ,ఉద్యమకారుల ఫోరం మండలాధ్యక్షులునోముల శంకర్ తదితరులు పాల్గొన్నారు

# నక్సలైట్లను సైతం ఎదురించి సిద్ధాంతం కోసం నిలబడ్డ వ్యక్తి

● గెలుపు ఓటములు సమానంగా చూసే అనుభవశాలి రామచందర్ రావు
● విద్యార్థి దశ నుండే జాతీయ భావజాలంతో పోరాట ప్రతిమ గల నాయకుడు
● బీజేపీ రాష్ట్ర అధ్యక్షులుగా ఎన్నికైన మాజీ ఎమ్మెల్సీ రామచంద్ర రావుకు శుభాకాంక్షలు
● సామాన్య కార్యకర్త ను సైతం గుర్తించి అందలం ఎక్కించే ఒకే ఒక్క పార్టీ బీజేపీ పార్టీ
● పార్టీ కోసం కష్టపడి పనిచేసే ప్రతి కార్యకర్త కు గుర్తింపు ఒక బీజేపీ తోనే సాధ్యం
● ఎంకనోళ్ల వెంకటేష్" బీజేపీ ఎస్సీ మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు



**తొలి అక్షరం/షాద్ నగర్,జులై 01:** బీజేపీ తెలంగాణా రాష్ట్ర అధ్యక్షులు గా నూతనంగా నియమితులైన మాజీ ఎమ్మెల్సీ, ప్రముఖ న్యాయవాది, ఎన్ రామచందర్ రావుకు హృదయ పూర్వకంగా అభినందనలు తెలియజేస్తూ, వారికి శుభాకాంక్షలు తెలిపిన బీజేపీ ఎస్సీ మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎంకనోళ్ల వెంకటేష్.ఎంకనోళ్ల వెంకటేష్ ఈ సందర్భంగా మాట్లాడుతూ సామాన్య కార్యకర్త స్థాయి నుంచి ఈ రోజు బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎదిగిన శ్రీ ఎన్ రామచందర్ రావు, బాల్యం నుంచే అణువణువున దేశభక్తి కలిగి, నమ్మిన సిద్ధాంతం కోసం నక్సలైట్ల కు ఎదురొడ్డి నిలబడి, ఉస్మానియా యూనివర్సిటీ లో విద్యార్థి నాయకుడిగా ఎన్నో ఉద్యమాలకు ఊపిరి పోసిన పోరాట ప్రతిమగల నాయకుడు రామచందర్ రావు విద్యార్థి నాయకుడిగా, కార్పొరేటర్ గా, రంగారెడ్డి హైదరాబాద్ మహబూబ్ నగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ గా, బీజేపీ పార్టీ రాష్ట్ర లీగల్ సెల్ గా ఎంతో మంది బీజేపీ కార్యకర్తలను అధికార పార్టీ లు అరెస్ట్ చేసినప్పుడు తానే ముందుండి, ప్రతి కార్యకర్తకు అండగా నిలబడ్డ ప్రముఖ న్యాయవాది శ్రీ రామచందర్ రావు జీవితంలో గెలుపోటములు సమానంగా చూసే అనుభవశాలి ప్రజల మధ్యనే ఉంటూ వారి సమస్యలపై రాజకీయంగా మరియు న్యాయపరంగా వారికి అండగా నిలబడ్డ నాయకుడు రామచందర్ రావు బీజేపీ అధిష్ఠానం జాతీయ పార్టీ పెద్దలు, ఆయన సేవలు గుర్తించి వారికి ఈ బాధ్యత కట్టబెట్టడం సామాన్య కార్యకర్త సైతం గర్వించదగ్గ విషయం సామాన్య కార్యకర్త ను కూడా గుర్తించి వారినీ అందలం ఎక్కించే పార్టీ ఒక్క బీజేపీ పార్టీనే కష్టపడి పనిచేసే కార్యకర్త లకు తమదైన శైలిలో గుర్తింపు ఇస్తూ వారిని తగిన బాధ్యతలు ఇస్తూ ఎంతో మంది సామాన్య కార్యకర్త ను జాతీయ నాయకులుగా గుర్తింపు ఇచ్చిన ఏకైక పార్టీ బీజేపీ పార్టీ బీజేపీ పార్టీనే అన్ని వర్గాల ప్రజలను కలుపుకుపోయే ఏకైక పార్టీ బీజేపీ పార్టీ అని పార్టీ పెద్దలు అన్ని ఆలోచించే నిర్ణయాలు తీసుకోవడం జరుగుతుందని అది మన పార్టీ ఎదుగుదలకే అనే విషయాన్ని మరవద్దని కార్యకర్తలకు సూచిస్తున్నట్లు తెలిపారు.

# తెలంగాణ మాల జర్నలిస్ట్ అసోసియేషన్ మహబూబాబాద్ జిల్లా ఉపాధ్యక్షులుగా అనపర్తి వీరన్న నియామకం



**తొలి అక్షరం/దంతాలపల్లి జులై 01:** తెలంగాణ మాల జర్నలిస్ట్ అసోసియేషన్ నూతన జిల్లా ఉపాధ్యక్షులుగా అనపర్తి వీరన్న ను ఎంపిక చేయడం జరిగింది.ఈ ఎన్నిక మాలమహానాడు రాష్ట్ర , జిల్లా నాయకత్వం, జర్నలిస్ట్ మాల అసోసియేషన్ జిల్లా కమిటీ సభ్యుల సమక్షంలో జరిగిందని అన్నారు. ఈ ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియచేసారు. ఈ సందర్భంగా నూతన జిల్లా ఉపాధ్యాక్షులు అనపర్తి వీరన్న మాట్లాడుతూ ఈ పదవిని బాధ్యతగా స్వీకరించి మాల జర్నలిస్ట్ ల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తానని రాష్ట్ర కమిటీ, జిల్లా కమిటీ ఇచ్చిన పిలుపును తుచా తప్పకుండ పాటిస్తూ జర్నలిస్ట్ ల హక్కులకై పోరాటం చేస్తానని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం నుండి జర్నలిస్ట్ లకు వచ్చే సంక్షేమ పథకాలను నా తోటి జర్నలిస్ట్ లకు చేరేలాగా నావంతు కృషి చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో జాతీయ మాలమహానాడు మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు చిట్టీమల్ల మహేష్, మాల జర్నలిస్ట్ అసోసియేషన్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు చంద శ్రీనివాస్,ప్రధాన కార్యదర్శి బేతమళ్ళ సహదేవ, గౌరవ అధ్యక్షులు బొడ్డు అశోక్,కమిటీ సభ్యులు, జాతీయ మాల మహానాడు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ శాఖ జాతీయ మానవ హక్కుల కమిషన్ చైర్మన్‌గా కాసాల నాగరాజ్

● ఎన్నికైన సందర్భంగా పలువురు మిత్రులు ఘనంగా సన్మానం
● నాకు ఇచ్చిన ఈ పదవిని బాధ్యతగా నిర్వహిస్తాను - కాసాల నాగరాజు
● ఎక్కడ అన్యాయం జరిగిన బాధ్యుల తరపున పోరాడి న్యాయం చేస్తాం
● యువత ముందుకు వచ్చి సంఘ బలోపేతానికి కృషి చేయాలి




**తొలి అక్షరం/షాద్ నగర్, జులై 01:** జాతీయ మానవ హక్కులు సామాజిక న్యాయ సంఘం తెలంగాణ రాష్ట్ర చైర్మన్ గా ఎన్నికైన కాసాల నాగరాజును ఘనంగా సన్మానించారు. హైదరాబాద్ పట్టణానికి చెందిన ప్రముఖులు ముందుగా తెలంగాణ శాఖ జాతీయ మానవ హక్కులు సామాజిక న్యాయ సంఘం చైర్మన్ గా ఎన్నికైనందుకు పూలదండలు శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు మాట్లాడుతూ సమాజానికి మంచి చేయాలనే ఉద్దేశంతో అంచలంచెలుగా ఎదుగుతూ తెలంగాణ మౌనవ హక్కులు సామాజిక న్యాయ సంఘం చైర్మన్ గా ఎన్నికైనందుకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాసాల నాగరాజు మాట్లాడుతూ జాతీయ మానవ హక్కులు సామాజిక న్యాయం సంఘం జాతీయ అధ్యక్షులు నాపై నమ్మకం ఉంచి నన్ను తెలంగాణ చైర్మన్ గా నియమించినందుకు జాతీయ అధ్యక్షుడు కి ధన్యవాదాలు తెలియజేశారు. ముఖ్యంగా ఈ పదవి నాకు మరింత బాధ్యత పెంచిందని సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాల్లో నా వంతు కృషిని మరింతగా కొనసాగిస్తానని తెలియజేశారు. సమాజంలో ఎక్కడ అన్యాయం జరిగిన వ్యక్తులు ఎలాంటి స్థాయిలో ఉన్న నిలదీసి బాధితుల తరఫున పోరాడి వారికి న్యాయం చేసే దిశగా జాతీయ మానవ హక్కులు సామాజిక న్యాయ సంఘం ఎల్లవేళల కృషి చేస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యువత పాత్ర కీలకమని ఇలాంటి పదిమందికి న్యాయం చేసే సంఘం బలోపేతానికి యువత కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ లీగల్ సెల్ వైస్ చైర్మన్ కే జయరాజ్, న్యాయవాది పవన్, కరోనా రెమెడీస్ లిమిటెడ్ రీజినల్ సేల్స్ మేనేజర్ కృష్ణంరాజు, ఆరోగ్య బేకరీ ఫౌండర్ నవీన్, ఎటిరో ల్యాబ్స్ మేనేజర్ శరత్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# మంచి మనసున్న మాధవనేని త్వరగా కోలుకోవాలి: బిజెపి జిల్లా పార్టీ అధ్యక్షులు గంటా

- జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల- నెక్కొండ బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు నాయిని అనూష -అశోక్



**తొలి అక్షరం/నెక్కొండ జూలై 1:** వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గం నెక్కొండ మండల కేంద్రం నుండి హైదరాబాద్ లోని సోమాజిగూడ యశోదా హాస్పిటల్ లో చికిత్సా పొందుతున్న మెదక్ పార్లమెంట్ సభ్యులు మాదవనేని రఘునందన్ రావు ని పరామర్శించిన భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు గంటా రవికుమార్ ,జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి మరియు జిల్లా నాయకులు,నర్సంపేట నియోజకవర్గ మండలాల అధ్యక్షులు ,మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పుట్టినరోజు సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి ఆశీర్వాదం

- తీసుకున్న రామన్నపేట యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు గట్టు నరేందర్



**తొలి అక్షరం/రామన్నపేట జూలై 1:** యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు దైద రవీందర్ ప్రధాన అనుచరుడుగట్టు నరేందర్ పుట్టినరోజు సందర్భంగా రోడ్లు భవనాల శాఖ మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి సార్ ని కలిసి ఆశీర్వాదం తీసుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో నాయకులు తాటిపాముల శేఖర్ గౌడ్‌శివ నారాయణ జడల శాంతి కుమార్ యాదవ్ గట్టు నవీన్ సాయి తదితరులు పాల్గొనడం జరిగినది

# బహుజన్ సమాజ్ పార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా పోలేపాక శ్రీధర్ నియామకం



**తొలి అక్షరం/కాజీపేట జులై 1:** బహుజన్ సమాజ్ పార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా పోలేపాక శ్రీధర్ ను జిల్లా అధ్యక్షులు బస్కే నాగరాజు నియమించారు. ఈ సందర్భంగా శ్రీధర్ మాట్లాడుతూ.. మహనీయుల ఆశయాలను ముందుకు తీసుకుపోవడంలో నిబద్ధత గా పని చేస్తానని నా మీద నమ్మకం తో నాకు ఈ పదవి ఇచ్చిన అధ్యక్షులకు, ఉపాధ్యక్షులకు, ఇన్చార్జిలకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు వనం మహేందర్, జిల్లా ఇన్చార్జ్ జన్ను అనిల్ కుమార్, వరంగల్ తూర్పు నియోజకవర్గ అధ్యక్షులు పోలేపాక లోకేష్, వర్ధన్నపేట నియోజకవర్గ ఇన్చార్జ్ మరుపట్ల నవీన్, కాజీపేట మండల అధ్యక్షులు చిట్యాల ప్రశాంత్, ప్రధాన కార్యదర్శి చిట్యాల జోసెఫ్, పాల్గొన్నారు.

# ప్రభుత్వం పై అధికారులు ఏ ఆదేశాలు ఇచ్చిన పాటించడంలో రేషన్ డీలర్లు ముందుంటారు

- యాదాద్రి జిల్లా అధ్యక్షులు ఎలగల రాజయ్య

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూలై 01:** ప్రభుత్వం ,అధికారులు ఏ ఆదేశాలు జారీచేసిన వాటిని ఎంత కష్టమైనా ప్రభుత్వానికి చెడ్డ పేరు రాకుండా అధికారులకు చెడ్డపేరు రాకుండా రాత్రి పగలు కష్టపడడంలో రేషన్ డీలర్లు ఎప్పుడు ముందుంటారు. ప్రభుత్వాలు ఈ రోజున ఇంత సంతోషంగా రేషన్ పంపిణీ విషయం గురించి చెప్పుకుంటు న్నారంటే కారణం దాని వెనుక ప్రభుత్వం అధికారుల తర్వాత రేషన్ డీలర్లే.రేషన్ డీలర్ల కృషిని ప్రభుత్వం గుర్తుంచుకొని త్వరలో మేనిఫెస్టోలో పెట్టిన విధంగా రేషన్ డీలర్లకు కమిషన్ అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాం. కమిషన్ కూడా ఏ నెలకు ఆనెల త్వరగా తెలియజేయాలని కోరుతున్నామని యాదాద్రి భువనగిరి జిల్లా రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షుడు ఎలగల రాజయ్య రాష్ట్ర కార్యవర్గం సభ్యులు నాయకోటీ రాజు అన్నారు.



## మొక్కలు నాటిన పర్యావరణ పరిరక్షకుడు దేశం కోసం ప్రకాష్

**తొలి అక్షరం/కాజీపేట జులై 1:** పద్మశ్రీ వనజీవి రామయ్య 88వ జయంతి సందర్భంగా కాజీపేట ప్రభుత్వ బాలుర పాఠశాలలో పర్యావరణ పరిరక్షకుడు దేశం కోసం ప్రకాష్ మంగళవారం మధ్యాహ్నం పాఠశాల ఆవరణలో ప్రధానోపాధ్యాయురాలు సమత ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. ప్రకాష్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా అమ్మ పేరు మీద మొక్కలు నాటాలని అన్నారు. మొక్కలు నాటడం ఎంత ముఖ్యమో వాటిని పరిరక్షించుకోవడం కూడా అంతే ముఖ్యం అన్నారు. ప్రధాన ఉపాధ్యాయురాలు ఎన్.సమతా, ఏ.శ్రీనివాస్,సమీనా సుల్తానా, ఎం.అనిత, వి.నరసయ్య, జి.నాగరాజ్, డి.వెంకటరమణ విద్యార్థులు పాల్గొన్నారు.

## యాదాద్రి దేవస్థానంలో చింతపండు దొంగతనంలో4గురు అధికారులు సస్పెండ్ ఈఓ వెంకట్రావు

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూలై 01:** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండల కేంద్రంలోని యాదగిరి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో గత నెలలో జరిగిన చింతపండు దొంగతనంలో 4 గురు దేవస్థాన అధికారులు సస్పెండ్ ఇద్దరు సూపర్డెంట్ లకు ఛార్జ్ మెమో. సీనియర్ అసిస్టెంట్ నవీన్. ముగ్గురు (వాసు, సంతోష్, కృష్ణమాచారి) లడ్డు ప్రసాదం తయారీలో (పాచకులు) వంట స్వామి అయ్యగార్లు. గతంలో సూపర్డెంట్ ఉన్నప్పటి నుండే ఈ వ్యవహారం జరుగుతుందని చెప్పినా అవుట్ సోర్సింగ్ దిలీప్. సూపర్డెంట్ సత్యనారాయణ శర్మ వెంకటేశం ఇద్దరికీ చార్జ్ మెమో ఇచ్చిన ఆలయ ఈవో.అవుట్ సోర్సింగ్ ఉద్యోగి దిలీప్ ను సర్వీస్ రిమూవ్ చేసిన కమిషనర్ ఆలయ ఈఓ వెంకట్రావు.

## సీఎం రేవంత్ రెడ్డి కీలక నిర్ణయం వలన సంతోషం వ్యక్తం చేసిన సీనియర్ సిటిజన్స్



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూలై 01:** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం రోజున నిర్లక్ష్యానికి గురవుతున్న సీనియర్ సిటిజన్స్ సంక్షేమార్థం కీలక నిర్ణయం తీసుకున్నారు. ఉద్యోగుల జీతంలో నుంచి 10-15% డబ్బును నేరుగా వారి పేరెంట్స్ బ్యాంకు ఖాతాలో జమ చేసే అంశాన్ని పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. దీనిపై వెంటనే నివేదిక ఇవ్వాలన్నారు. సీఎం నిర్ణయంపైన సంతోషాన్ని వ్యక్తం పరుస్తున్న యాదాద్రి భువనగిరి జిల్లా సినియర్ సిటిజన్స్.

## ఆలేరు సిహెచ్‌సిలో నేషనల్ డాక్టర్స్ డే

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూలై 01:** నేషనల్ డాక్టర్స్ డే సందర్భంగా ఆలేరు మండల రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ఆలేరు పట్టణంలోని సిహెచ్ సి హాస్పటల్ నందు హాస్పటల్ సూపరిండెంట్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ స్వప్న రాథోడ్ ని సన్మానించడం జరిగినది. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ బాధ్యులు మిట్టపల్లి విజయకుమార్, కృష్ణఫర్, మహమ్మద్ గౌస్, సత్యనారాయణ మరియు వైద్య సిబ్బంది డాక్టర్ సంతోష్, డాక్టర్ స్వప్న లింగమూర్తి, ఆరోగ్య మిత్ర మొగులగాని కాటమయ్య, ఊర్మిళ, సమీనా, గణేష్, పాల్గొన్నారు.



## అధ్యక్షా జన్మదిన శుభాకాంక్షలు

- న్యాయవాద భార్ అసోసియేషన్ అధ్యక్షుడు నర్వ వేణుగోపాలరావుకి శుభాకాంక్షలు తెలిపిన పట్టణ న్యాయవాదులు



**తొలి అక్షరం/షాద్ నగర్,జులై 01:** న్యాయవాద బార్ అసోసియేషన్ అధ్యక్షులు నర్వ వేణుగోపాలరావు జన్మదిన శుభ సందర్భంగా పట్టణ న్యాయవాదులు నర్వ వేణుగోపాలరావుతో కేక్ కట్ చేయించి, తినిపించి శాలువాలతో సన్మానం చేశారు. తమ అధ్యక్షుని జన్మదినం శుభ సందర్భంగా న్యాయవాదులందరూ సంతోషం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా న్యాయవాదులందరూ ఆ భగవంతుని దయవలన వేణుగోపాలరావు నిండు నూరేళ్లు మరిన్ని జన్మదిన పండుగలు జరుపుకోవాలని, ఆగులు ఆరోగ్యాలతో సుఖ సంతోషాలతో అష్టైశ్వర్యాలతో తన జీవితం కొనసాగాలని, రాష్ట్రస్థాయిలో ఉన్నత పదవులు సాధించాలని ఆకాంక్షించారు. న్యాయవాద బార్ అసోసియేషన్ అధ్యక్షులు నర్వ వేణుగోపాలరావు పుట్టినరోజు వేడుకల్లో ఇంజమూరి నర్సింలు, చెక్కలి శ్రీనివాసమూర్తి, గంతల నాగరాజు, రేవల్లి విజయ్ కుమార్ గౌడ్, మణికంఠ, గణేష్, ప్రశాంత్, నరేంద్రనాథ్, అంతారం నర్సింలు, విజయ భాస్కర్ గౌడ్, లక్ష్మణ్, వినీల్ కుమార్, సుందు శేఖర్, పర్వతాపురం నర్సింలు, గోవర్ధన్ తదితరులు పాల్గొని జన్మదిన వేడుకలను విజయవంతం చేశారు.

## రైతులను మోసం చేసి యూరియా కృత్రిమ కొరతను సృష్టిస్తే శిక్షార్హులే

- జిల్లా వ్యవసాయ అధికారి కె, అనురాధ



**తొలి అక్షరం/నెక్కొండ జులై 1:** వరంగల్ జిల్లా నెక్కొండ మండలం కేంద్రం లోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ,మరియు పలు ప్రైవేట్ ఎరువులు, విత్తనాల షాపులను జిల్లా వ్యవసాయ అధికారి శ్రీమతి కె,అనూరాధ తనిఖీ చేశారు, ప్రస్తుత వానా కాలం సీజన్ కు సంబంధించి రైతులు కు ప్రత్తి, మొక్కజొన్న, మరియు వరి పంటలు కు సరిపడు యూరియా జిల్లాలో రైతులకు సరిపడా అందుబాటులో కలదు, ప్రభుత్వ మరియు ప్రైవేటు ఎరువుల కంపెనీలు కృత్రిమంగా కొరతను సృష్టిస్తే రైతులను ఇబ్బంది పెట్టే పరిస్తితి ఏర్పడినట్లైతే ఎవరినైనా శిక్షించడానికి సిద్ధంగా ఉన్నామని తెలియజేశారు. మండలాలకు పంట దశలను బట్టి క్రమం తప్పకుండా పంపిణీ చేయబడును, రైతులు యూరియా కోసం ఆందోళన చెందకూడదు .రైతులు తమ యొక్క పంటల మొత్తం యూరియా ను ఒకేసారి తీసుకెళ్లకుండా, పంట దశ ను అనుసరించి తీసుకెళ్ళాలి,యూరియా ను అవసరానికి మించి రైతులు నిల్వ చేయకూడదు, అధిక యూరియా వాడకం వలన పంటల లో పురుగులు తెగుళ్ల ఉధృతి పెరిగి దిగుబడులు తగ్గును, అధిక యూరియా వాడకం తగ్గించాలి,నానో యూరియా నానో డీఏపీ లను పంటల మీద పిచికారి చేసుకొని మంచి దిగుబడులు పొందవచ్చని తెలిపారు. మండల వ్యసాయాధికారి ఏ.నాగరాజు, నెక్కొండ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సీఈవో మోడం సురేష్ లు పాల్గోన్నారు.

## ఆకులపెల్లి బక్కయ్య మృతదేహానికి పూలమాల వేసి నివాళులు

- అర్పించిన నెక్కొండ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి



**తొలి అక్షరం/నెక్కొండ జూన్ 1:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రానికి చెందిన ఆకులపెల్లి బక్కయ్య అనారోగ్యంతో మృతిచెందగా, మృతదేహంపై పూలమాల వేసి నివాళులర్పించిన మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్, నర్సంపేట కోర్టు ఏజీపీ బండి శివకుమార్, ఓబీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ రఘు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకుల కుసుమ చెన్నకేశవులు, ఈదునూరి సాయికృష్ణ,కెవి సుబ్బారెడ్డి,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు ప్రశాంత్, పోలిశెట్టి భాను, మైనార్టీ నాయకులు షబ్బీర్,గుంటుపల్లి ప్రభాకర్ రావు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ దొడ్డ విజయ్,ఈదునూరి ప్రభాకర్‌లు మృతదేహాన్ని సందర్శించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

## దత్తాయిపల్లి గ్రామంలో ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూలై 01:** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండల కేంద్రంలోని కెనరా బ్యాంకు వారి సౌజన్యంతో ఆర్థిక అక్షరస్యత కేంద్రం తుర్కపల్లి వారి ఆధ్వర్యంలో మంగళవారం రోజున దత్తాయిపల్లి గ్రామంలో ఉదయం 9 గంటలకు బ్యాంకులపై అవగాహనా మరియు రైతులకు బ్యాంకులో లభించేటువంటి క్రాప్ లోన్,మహిళలకు మహిళా రుణాలు, విద్యార్థులకు విద్య రుణాలు,ఇతర విషయాలపై అవగాహన కల్పించటం మరియు కెనరా బ్యాంకులో అకౌంట్ కావాలి అనుకున్న వారికి వెంటనే అకౌంట్ తియ్యటం జరుగుతుంది. అకౌంట్ కావలసిన వారు ఆధార్ కార్డు, పాన్ కార్డు (పాన్ కార్డు ఉన్న వారు ),2 ఫొటోస్, ఆధార్ లింక్ తో ఉన్న మొబైల్ నెంబర్ తీసుకుని రాగలరని వెంటనే అకౌంటు తీయడం జరుగుతుంది అని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు అధికారులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## జిల్లాను బాల కార్మికులు లేని జిల్లాగా తీర్చి దిద్దుదాం

- బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు అందరూ కలిసి పనిచేయాలి: జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.



**తొలి అక్షరం/ములుగు, 01:** జిల్లాను బాల కార్మికులు లేని జిల్లాగా తీర్చి దిద్దుటకు, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు అందరూ కలిసి పనిచేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు.మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో కలెక్టర్ అధ్యక్షతన జిల్లా బాలల పరిరక్షణ విభాగము ములుగు ఆధ్వర్యంలో ఆపరేషన్ ముస్కాన్-11 లో భాగంగా జిల్లా స్థాయి సమన్వయ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జూలై 1 తేదీ నుండి 31 వ తేదీ వరకు నెలరోజులు ఈ ఆపరేషన్ ముస్కాన్-11 నిర్వహించడం జరుగుతుందని, ఈ నెల రోజులు పోలీసు శాఖ, జిల్లా బాలల పరిరక్షణ విభాగం, కార్మిక శాఖ, చైల్డ్ హెల్ప్ లైన్, మహిళా సంక్షేమ శాఖ అధికారులు అందరూ సమన్వయంతో జిల్లాలోని అన్ని ప్రాంతాల్లో ఉన్న బాల కార్మికులను, గుర్తించి బాలలను రక్షించాలని, బాలలను పనిలో పెట్టుకున్న యజమానులపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కార్మిక శాఖ అధికారులు జిల్లాలోని వివిధ రిస్క్ ఏరియాలను గుర్తించి ఆయా ప్రాంతాలలో పనిచేస్తున్న బాలలను రెస్కి చేయాలని సూచించారు. విద్యాశాఖ ద్వారా గుర్తించబడిన బడి బయట ఉన్నటువంటి బాలలను గుర్తించి వారిని తక్షణమే పాఠశాలల్లో చేర్పించడానికి తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.వైద్య ఆరోగ్యశాఖ అధికారులు జిల్లాలో గర్భిణీ స్త్రీలందరూ హాస్పటల్లోనే ప్రసవం అయ్యేలాగా తగిన చర్యలు తీసుకోవాలని, ప్రసవమైన ప్రతి శిశువును అందరు అధికారులు సమన్వయంతో పర్యవేక్షించాలని జిల్లాలో ఎలాంటి బాలల అమ్మకానికి అక్రమ దత్తతకి తావు లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.అనంతరం జిల్లా బాలల పరిరక్షణ అధికారి జె.ఓంకార్‌మాట్లాడుతూ ములుగు జిల్లా లో గతంలో ప్రత్యేక ఆపరేషన్ లో భాగంగా సంరక్షించిన పిల్లల వివరాలను వివరించారు, రెస్యూటీలో పాల్గొనే అధికారులు వివిధ మండలాలలో ప్రాంతాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. అంతేకాకుండా రెసిపీ చేసిన బాలలను పునరావాస కేంద్రాలకు తరలించడం, బాలల తల్లిదండ్రులను గుర్తించి వారికి అప్పగించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజనల్ అధికారి వెంకటేష్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి గోపాల్ రావు, జిల్లా హార్టికల్చర్ అధికారి సంజీవరావు, సర్వ శిక్ష అభియాన్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ రాజు, అగ్రికల్చర్ ఆఫీసర్ సురేష్ కుమార్, సర్కిల్ ఇన్స్పెక్టర్ రమేష్, ములుగు ఏటూరునాగారం సబ్ డివిజనల్ టీం సబ్ ఇన్స్పెక్టర్లు కానిస్టేబుల్ లు, జిల్లా బాలల ప్రదర్శన విభాగం సిబ్బంది, కోఆర్డినేటర్ నరేష్, చైల్డ్ లైన్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## వైద్య వృత్తి అత్యంత పవిత్రమైనది



**తొలి అక్షరం/రామన్నపేట, జూలై1:** వైద్య వృత్తి అత్యంత పవిత్రమైనదని యాదాద్రి భువనగిరి జిల్లా డి సి హెచ్ ఎస్ డాక్టర్ చిన్న నాయక్ అన్నారు.మంగళవారం మండలకేంద్రంలోని ప్రభుత్వ దవాఖానలో డాక్టర్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. డాక్టర్ డే సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అథిధిగా హాజరయ్యారు. ఈసందర్భంగా వైద్యులను నర్సింగ్, ప్యారమెడికల్ సిబ్బంది ఘనంగా శాలువాలతో సన్మానించి, పుష్పగుచ్చాలు అందించి శుభాకాంక్షలు - తెలిపారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు. ఈసందర్భంగా డీసీహెచ్ఎస్ చిన్నా నాయక్ మాట్లాడుతూ.... వైద్య వృత్తి చాలా పవిత్రమైనదని దేవుడిగా భావించి వైద్యులను కొలుస్తారని అన్నారు. రోగులకు అందుబాటులో ఉంటూ మంచి ఆరోగ్య సేవలు అందించి తమ గౌరవాన్ని పెంపొదించుకోవాలన్నారు. కార్యక్రమంలో వైద్యులు శ్రీనివాస్, మాధవచారి, రాజగోపాల్, దేవేందర్, ఉదయకుమార్, నర్సింగ్ సూపరిండెంట్ విజయలక్ష్మి, హెడ్ నర్సు రాణి, ల్యాబ్ అనాలిస్టు శ్రీనివాస్, రేడియో గ్రాఫర్ శ్రీనివాస్, సిబ్బంది సతీష్, సాయికుమార్, హహేందర్, శ్రీకాంత్ , శ్రీరాములు ఉదయ్, తదితరులు పాల్గొన్నారు

## రైతు వేదికలో ఆయిల్ పామ్ పంటపైన రైతులకు అవగాహన సదస్సు





**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూలై 01:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలోని రైతు వేదిక నందు ఆయిల్ పామ్ పంటపైన అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమం నందు ఉద్యాన అధికారిని స్రవంతి మరియు వ్యవసాయ అధికారిని పూజ రైతులకు అవగాహన కల్పించడం జరిగింది. ఇందులో బాగంగా వారు మాట్లాడుతూ ఆయిల్ పామ్ పంటను ప్రస్తుతం వాణిజ్య పంటగా సాగు చేయడం జరుగుతుంది . పంట వేసిన 4 వ సంవత్సరం నుండి ఆయిల్ పామ్ లో పంట చేతికి అంది వస్తుంది. ఈ పంట సాగులో మొదటి నాలుగు సంవత్సరాలు అంతర పంటగా పెసర పత్తి మిర్చి బొప్పాయి వేరుశనగ వంటి పంటలను సాగు చేసుకుని రైతు ఆదాయం పొందవచ్చు. ఈ పంట సాగుతో రైతుకు ఎకరాకు 1.5 నుండి 2 లక్షల వరకు ఆదాయం వచ్చే అవకాశం ఉన్నందున ఈ పంటను సాగు చేయడం ఎంతో లాభదాయకం. ఈ పంట సాగులో చీడపీడల సమస్య , కోతుల బెడద, ప్రకృతి వైపరీత్యాల సమస్య ఉండదు. దళారీ వ్యవస్థ కూడా ఉండదు. ఎకరాకు 57 మొక్కల చొప్పున రాయితీపై 20/- రూపాయలకే రైతుకు అందజేయడం జరుగును. అదేవిధంగా డ్రిప్పు పైపులకు కూడా రాయితీలు అందించబడును. ఎస్సి ఎస్టిలకు 100%, బీసీలకు 90% , ఓసీలకు 80 శాతం రాయితీతో డ్రిప్పు పైపులు సరఫరా చేయబడును. తోట నిర్వహణ యాజమాన్య ఖర్చుల కొరకు మరియు అంతర పంట సాగు కొరకు ప్రభుత్వం నుండి రైతుకు నాలుగు సంవత్సరాల వరకు ఎకరానికి సంవత్సరానికి ?4,200 చొప్పున రైతు ఖాతాలో జమ చేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో ఏ ఈ ఓ మనిషా,శ్రీకర్, ఆయిల్ ఫెడ్ ఫీల్డ్ ఆఫీసర్ శివరాం ప్రసాద్ మరియు రైతులు పాల్గొనడం జరిగింది. అసక్తి గల రైతులు ఈ కింద తెలిపిన నెంబరులో సంప్రదించవచ్చుననీ తెలిపారు.స్రవంతి హెచ్చ్ఓ ఫోన్ నెంబర్:8977717146 శివరాం ప్రసాద్,ఆయిల్ పామ్ ఫీల్డ్ ఆఫీసర్ శివారాం ప్రసాద్ ఫోన్ నెంబర్: 6304694676 లలో సంప్రదించవచ్చునని తెలిపారు.

# డాక్టర్స్ డే సెలబ్రేషన్లో పాల్గొన్న ప్రజల మనిషి రాజన్న

● వైద్యో నారాయణో హరిః ● మీరు చేసే కార్యం... అత్యంత పవిత్రమైనది. మీ ఒంటిపై ధరించే... తెల్లకోటు అంత స్వచ్ఛమైనది... ● మనుషుల్లో దేవుళ్లుగా మానవత్వానికి ప్రతీకలుగా ప్రతి వైద్యుడు పేరు తెచ్చుకోవాలని ఆకాంక్షిస్తూ...



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూలై 01:** యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం మంగళవారం రోజున జాతీయ వైద్య దినోత్సవం సందర్భంగా చౌటుప్పల పట్టణ కేంద్రంలోని వి,వి,ఆర్ గార్డెన్లో ఏర్పాటు చేసినటువంటి డాక్టర్స్ డే సెలబ్రేషన్ లో ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ ఛాంబర్స్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు పాల్గొన్నారు.వెన్ రెడ్డి రాజు డాక్టర్ రాజు చారి మరియు డాక్టర్ హరిణిని సన్మానించారు. వారు మాట్లాడుతూ...చిన్నారులు డాక్టర్స్ వేషధారణలో సేవలు చేసే కార్యక్రమం అందర్నీ ఆకట్టుకున్నది.డాక్టర్స్ తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా, విపత్కర పరిస్థితుల్లో వైద్య సేవలు అందిస్తూ, ప్రజల ప్రాణాలను "కాపాడేందుకు కృషిచేస్తున్న వైద్యులందరికీ వైద్యుల దినోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేస్తూ, వారి సేవలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ట్రినిటీ విద్యాసంస్థల చైర్మన్ కెవిపి కృష్ణారావు, ప్రిన్సిపల్ బుజ్జిని మంజుల పాల్గొన్నారు.

# మదార్ గౌడ్కీ జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మండల కాంగ్రెస్ పార్టీ



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూలై 01:** యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ,మాజీ మోత్కూర్ బ్లాక్ కాంగ్రెసు పార్టీ అధ్యక్షుడు, ఆలేరు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పచ్చిమట్ల మదార్ గౌడ్ జన్మదినం సందర్భంగా వారిని కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ ముద్దసాని సిద్ధులు, తాజామాజీ మండల సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షులు జన్నాయికోడె నగేష్ ,ఎద్దు వెంకన్న, పచ్చిమట్ల మధు,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు చిత్తర్ల అనిల్,ఎన్ఎస్యూఐ జిల్లా ప్రధాన కార్యదర్శి తొండల అనిల్,ప్రమోద్, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెసు, టిఆర్ఎస్ పార్టీలు ఒకటే ...

● మోడీ పాలనను స్వాగతిస్తున్న ప్రజలు

● తెలంగాణలో బిజెపి పార్టీని ప్రజలు స్వాగతిస్తున్నారు

● రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటుతాం

● రాష్ట్ర అధ్యక్షుడిగా రామచంద్రరావు ఎంపిక సర్వత్ర హర్షం

● స్టేట్ కౌన్సిల్ మెంబర్ రచ్చ శ్రీనివాస్




**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూలై 01:** తెలంగాణలో కాంగ్రెస్ , బీఆర్ఎస్ రెండు ఒకటేనని, బీజేపీ పాలనలోనే భారతదేశంలో సంక్షేమం అభివృద్ధిని ప్రపంచ స్థాయిలో నిలిచే విధంగా దేశాన్ని ముందుకు తీసుకెళ్లడంలో ప్రధాని మోడీ ప్రభుత్వానికే ఘనత దక్కిందని బిజెపి పార్టీ స్టేట్ కౌన్సిల్ మెంబర్ రచ్చ శ్రీనివాస్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర బిజెపి పార్టీ అధ్యక్షుడిగా సీనియర్ నాయకుడు మాజీ ఎమ్మెల్సీ రామచంద్రరావుని నియమించడంతో తెలంగాణ రాష్ట్రంలో బిజెపి పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని రచ్చ శ్రీనివాస్ అన్నారు. సోమవారం హైదరాబాదులో నూతన అధ్యక్షుడు రామచంద్ర రావును కలిసి శాలువాతో ఘనంగా సన్మానించి అభినందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రజలు బిజెపి వైపు చూస్తున్నారని గత ఎన్నికల్లో అత్యధిక స్థానాలు పార్లమెంటు అసెంబ్లీ స్థానాలు కైవసం చేసుకోవడం నిదర్శనం అన్నారు.రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు నాయకత్వంలో తెలంగాణలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయ డంక మోగిస్తామని కాంగ్రెస్ టిఆర్ఎస్ పార్టీలు ఒకటేనని మోడీ పాలన ప్రజలు స్వాగతిస్తున్నారని అన్నారు. రామచంద్ర రావు అధ్యక్షుడుగా ప్రకటించక ముందే కాంగ్రెస్ నాయకులు భయపడుతున్నారు. రామచంద్ర రావు జనసంఘ్ నుండి ఆర్ఎస్ఎస్ లో ఎబివిపిలో చురుకైన పాత్ర పోషించి బిజెపి నగర అధ్యక్షుడుగా బార్ కౌన్సిల్ మెంబర్గా జాతీయ స్థాయిలో ఎదిగిన వ్యక్తి. దేశం కోసం దర్మం కోసం పనిచేస్తున్న బిజెపినీ విమర్శించడం సిగ్గుచేటు అన్నారు. ఆలేరు అభివృద్ధిని మరిచి ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య బిజెపి నాయకులను విమర్శించడం గురువింద గింజ నవ్వుకుంటుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అనేక రాష్ట్రాల్లో అధికారం కోల్పోయిన నాయకుల్లో మార్పు రావడంలేదని, తెలంగాణలో ప్రజలు బీజేపీ వైపు ఉన్నారని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చే ముందు ఆరు గ్యారంటీలని 420 హామీలు వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చాక ఆరు గ్యారంటీలు అమలు కావడం లేదని,కాంగ్రెస్ పార్టీ మహిళలను, నిరుద్యోగ యువకులను, రైతులను, అన్ని వర్గాల ప్రజలను మోసం చేశారని నిశితంగా విమర్శించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యకర్తలు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నోటు బుక్స్ పంపిణీ



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూలై 01:** యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలం గంధమల్ల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరియు ప్రాథమిక పాఠశాలలో జూపల్లి సంపత్ కుమార్ జ్ఞాపకార్థం విద్యార్థులకు నోట్స్ బుక్స్ ను కుటుంబ సభ్యులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి వైస్ చైర్మన్ ఇటికాల పురుషోత్తం పాల్గొని మాట్లాడుతూ జూపల్లి సంపత్ కుమార్ జ్ఞాపకార్థం ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ చేయడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో జూపల్లి నరేష్, సురేష్, సూర్య, శేఖర్ రెడ్డి ,సాగర్ల పరమేష్, గజం మురళి, జింకల యల్లేష్,మాడిశెట్టి సురేందర్, బాల నరసింహ, బొత్త రాములు ,శాప కిష్టయ్య, బినారం కనకయ్య, అనుముల వెంకటరెడ్డి, జెల్ల వెంకటేష్ ,కుంభం వెంకటేష్, పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్తులు, యువకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రవేట్ పాఠశాలల్లో అధిక ఫీజులు వసూలు చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి

● అర్హత లేని టీచర్లను పెట్టి బోధిస్తున్న ప్రైవేటు పాఠశాలపై చర్యలు తీసుకోవాలి

● విద్యా వ్యాపారాన్ని అరికట్టాలి విద్యా హక్కు చట్టాన్ని అమలు చేయాలి

● ఎస్ఎఫ్ఐ ఆలేరు మండల కార్యదర్శి కాసుల నరేష్




**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూలై 01:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండల వ్యాప్తంగా ఉన్న ప్రైవేటు విద్యాసంస్థలలో విచ్చలవిడిగా ఫీజుల దోపిడీ జరుగుతుందని ప్రైవేట్ విద్యాసంస్థల్లో షూ బెల్టు పుస్తకాలు అమ్ముతున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని విద్యా వ్యాపారాన్ని అరికట్టాలని ఆలేరు మండల కార్యదర్శి కాసుల నరేష్ డిమాండ్ చేశారు. మంగళవారం రోజున ఆలేరు మండల కేంద్రంలోని మండల విద్యాశాఖ అధికారి కార్యాలయంలో డేటా ఎంట్రీ ఆపరేటర్ కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆలేరు మండల వ్యాప్తంగా ఉన్న ప్రైవేటు విద్యాసంస్థల్లో ఫీజుల దోపిడీ విచ్చలవిడిగా జరుగుతుందని ప్రైవేట్ విద్యా సంస్థల్లో తల్లిదండ్రులతో సంప్రదించకుండా సమావేశం ఏర్పాటు చేయకుండా యజమాన్యమే సొంత నిర్ణయం తీసుకొని విచ్చలవిడిగా ఫీజులను తీసుకుంటున్నారని విద్యా సంవత్సరంలో షూస్,బెల్టు, దుస్తులు అమ్ముతూ వ్యాపారం కొనసాగిస్తున్నారని విద్యా వ్యాపారాన్ని అరికట్టాలని విద్యాహక్కు చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని ఫీజు నియంత్రణ చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల ఉపాధ్యక్షులు మద్దెల సాయి గణేష్,మండల నాయకులు సాయి తేజ,కిషోర్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులపై వాల్ పేయింటిగ్ ద్వారా అవగాహన

● ఆలేరు ఎంపిడిఓ ఆఫీసులో ఇందిరమ్మ ఇళ్లకు నెంబర్లు భువన్ సర్వే గురించి చర్చ







**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూలై 01:** కమిషనర్ మరియు డైరెక్టర్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ ఆదేశానుసారం జిల్లా కలెక్టర్ మరియు అదనపు కలెక్టర్ సూచన మేరకు 100 రోజుల ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మంగళవారం రోజు 10వ వార్డులో తడి మరియు పొడి చెత్తను వేరు చేయుటకు అవగాహన కల్పించడం జరిగింది. కొత్తగా ఇంటి నెంబర్లు విధించిన ఇండ్లకు భువన్ సర్వే చేయడం జరిగినది. మరియు సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పించినైనది. పారిశుధ్యం, చెట్ల పెంపకం మరియు సీజనల్ వ్యాధుల పట్ల ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో వాల్ పెయింటింగ్ ద్వారా ప్రజలకు అవగాహన కల్పించుటకుగాను మరియు 11, 12 వార్డులలో వాల్ పెయింటింగ్ ప్రారంభించడమైనది.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ,మేనేజర్, వార్డ్ ఆఫీసర్లు, ఆర్పీలు, జవాన్లు, మరియు పారిశుధ్య కార్మికులు పాల్గొనడం జరిగింది.

# బీజేపీ పార్టీనీ విమర్శించే నైతిక విలువ బీర్ల ఐలయ్యకు లేదు

● బిజెపి యువమోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి దయ్యాల కుమారస్వామి యాదవ్



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూలై 01:**యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సోమవారం రోజున మాట్లాడుతూ బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కెసిఆర్ చెప్పిన వారికి ఇచ్చారని అన్నారు. బీర్ల గుర్తుంచుకో మీ సీఎం ,మీ పార్టీ అధ్యక్షున్ని అద్దెకు తెచ్చుకున్నారు. గుట్టలోని చైర్పర్సన్ని మీరు అద్దెకు తెచ్చుకున్నారు. మీరు బిజెపి గురించి మాట్లాడడం సిగ్గుచేటు. రామచంద్ర రావు గత 40 సంవత్సరాలు నుండి విద్యార్థి నాయకునిగా పార్టీలో కొనసాగుతున్నారు. అనేకసార్లు ఎమర్జెన్సీ సమయంలో జైలు జీవితం గడిపారు. సామాన్య కార్యకర్తను గుర్తించి పార్టీ అధ్యక్షులుగా నియమించింది. మేము వ్యక్తుల కోసం పనిచేయం జెండా కోసం జండా కింద పనిచేస్తాం. రాష్ట్ర అధ్యక్షులుగా నియమితులైన శుభసందర్భంగా రామచంద్ర రావుకి శుభాకాంక్షలు తెలియజేసిన భారతీయ జనతా యువమోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి దయ్యాల కుమారస్వామి యాదవ్.

# పెద్దనాగారం హై స్కూల్ హెడ్మాస్టర్గా భూక్య లచ్చు




**తొలి అక్షరం/నర్సింహులపేట, జూలై, 01:** మండల కేంద్రం లోని పెద్ద నగరం జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు జానకిసుమా అనారోగ్య కారణం వల్ల దీర్ఘకాలిక సెలవులు వెళ్లడంతో వారి స్థానంలో భూక్య లచ్చు బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పాఠశాల లో విద్యా ప్రమాణాలు పెంచుతానని సిబ్బంది అందరూ సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సికిందర్, విష్ణు, నగేష్, నరసింహారెడ్డి, వెంకటేశ్వర్లు, రాజు, మహేశ్వరి, బాలాజీ, రవి, హరీష్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ వైద్యుల దినోత్సవం



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూలై 01:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం మంగళవారం రోజున జాతీయ వైద్యుల దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆలేరు పట్టణ కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రం ఆసుపత్రి సూపరింటెండెంట్ స్వప్న రాథోడ్ తో పాటు ఇతర వైద్యులను సామాజిక సేవా కార్యకర్త గంగదారి సుధీర్ కుమార్ వైద్యులను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలందరి ప్రాణాలను కాపాడడానికి, ప్రజల ఆరోగ్యాలని ఎల్లప్పుడూ కాపాడేందుకు ఎంతోగానో శ్రమించేది వైద్యులే అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు రామకోటేశ్వరరావు, స్వప్న, సంతోష్, ఆరోగ్య మిత్ర కాటమయ్య గౌడ్,సీనియర్ జర్నలిస్ట్ దూడల సాగర్ గౌడ్, సిబ్బంది గణేష్, ఊర్మిల, ప్రమీల, లక్ష్మారెడ్డి, జయమ్మ, అనిత, శ్రావణ్ , మైల నాగరాజు, కొలనుపాక మాజీ వార్డ్ మెంబర్ పుప్పాల మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# మొక్కను నాటించిన వన ప్రేమికుడు నల్లగొండ సమ్మయ్య



**తొలి అక్షరం/నెక్కొండ జూలై 1:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రం నుండి మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపకులు మంద కృష్ణ మాదిగ వారికి పద్మశ్రీ అవార్డు గ్రహీత వచ్చిన శుభ సందర్భంలో హైదరాబాద్ వారి ఇంటి నివాసం ఆవరణంలో వికలాంగుల హక్కుల పోరాట సమితి, వరంగల్ జిల్లా అధ్యక్షులు బాబు, రాజు, యాదవ్ ఆధ్వర్యంలో వరంగల్ జిల్లా నెక్కొండ మండలం గుండ్రపల్లి గ్రామ వాస్తవ్యులు గ్రీన్ ఇండియా ఛాలెంజ్ అవార్డు గ్రహీత వన ప్రేమికుడు నల్లగొండ సమ్మయ్య అంటూ జామ పండ్ల మొక్కను నాటించి పద్మశ్రీ మందకృష్ణ మాదిగ కి శుభాకాంక్షలు తెలియజేశారు.

# శ్రీ రేణుక ఎల్లమ్మ శాలీవాహన సంఘం అధ్యక్షుడిగా ఎలగందుల శ్రీనివాస్


**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూలై 01:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం మంగళవారం రోజున శ్రీ రేణుక ఎల్లమ్మ శాలివాహన సంగం నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగినది. సభ్యులు అందరూ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది.అధ్యక్షులుగా ఎలగందుల శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా ఎలగందుల నగేష్, ప్రధాన కార్యదర్శిగా ఎలగందుల లక్ష్మీనారాయణ, కార్యదర్శిగా ఎలగందుల స్వామి, చిన్న,సలహా కార్యదర్శిగా ఎలగందుల సతీష్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు మాట్లాడుతూ ఆలయాభివృద్ధి కోసం పాటుపడ్తానని అన్నారు.

# నేరస్తుల పాలిట విక్రమార్కుడు... అభాగ్యుల పాలిట ఆపద్బాంధవుడు

● శాంతి భద్రతల విషయంలో రాజీలేదు... ఉద్యోగ నిర్వహణలో అలుపే లేదు ● కేసుల లక్ష్య చేదనలో సాంకేతిక నైపుణ్యం...అది ఆయనకే సొంతం ● ఎన్నో రివార్డులు.... మరెన్నో ప్రశంసలు ● కేసు ఏదైనా సరే చేదించే వరకు ఊరుకోడు... సరిగ్గా నిద్రను కూడా దరిచేరనీయడు ● ఉన్నతాధికారుల అభినందనలు.... సహచరుల ప్రశంసలు ● డ్రగ్స్ రహిత సమాజమే ఆయన లక్ష్యం....ఆయనే మన షాద్ నగర్ సర్కిల్ పట్టణ సీఐ విజయ్ కుమార్







**తొలి అక్షరం/షాద్ నగర్,జులై 01:** లక్ష్యసాధనలో అదరక బెదరక, సాంకేతిక నైపుణ్యంతో, నేరస్తుల పాలిట పట్టు వదలని విక్రమార్కుడి లాగా, శాంతి భద్రతల విషయంలో రాజీ లేకుండా, ఉద్యోగ నిర్వహణలో అలుపన్నదే లేకుండా, ఉన్నతాధికారుల ఆదేశాలను పాటిస్తూ ఎన్నో కేసులను ఛేదించిన, ఎందరో అభాగ్యుల పాలిట ఆపద్బాంధవుడు మన షాద్ నగర్ పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ విజయ్ కుమార్ తన ఉద్యోగ ప్రస్థానంలో షాద్ నగర్ పట్టణంలో ఒక సంవత్సరం పూర్తి చేసుకున్న శుభ సందర్భంగా ఆయనకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేస్తూ ఒక చిన్న వ్యాసం మీ ముందుకు...**అంకితభావంతో పనిచేయడమే ఆయన లక్షణం** ఉద్యోగ నిర్వహణలో అంకితభావంతో పనిచేసే చాలా కొద్ది మందిలో షాద్ నగర్ పట్టణ సీఐ విజయకుమార్ ఒకరు. ఆయన ఉద్యోగ నిర్వహణలో ప్రతి కేసును ఒక సవాలుగా స్వీకరించి పూర్తి అంకితభావంతో కేసు లక్ష్య చేదనలో తనకున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుని, నేరస్తులను పట్టుకోవడంలో ఆయనకు ఆయనే ఒక ప్రత్యేకం. ఆ ప్రత్యేకత ఉన్నతాధికారుల వద్ద ఆయన తీసుకున్న రివార్డులు, తోటి సహచర్ల వద్ద ఆయన అందుకున్న ప్రశంసలు. **పట్టణ సీఐ విజయకుమార్ ప్రస్థానం సాగిందిలా...** 2007వ సంవత్సరంలో సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ గా నేరేడ్ మెట్ పోలీస్ స్టేషన్ నందు ఉద్యోగ ప్రస్థానం కొనసాగించిన విజయ్ కుమార్ అల్వాల్ పోలీస్ స్టేషన్లో ఆ తర్వాత మల్కాజిగిరి పోలీస్ స్టేషన్లో ఆ తరువాత నల్గొండ జిల్లాలోని తిప్పర్తి పోలీస్ స్టేషన్లో, అనంతరం మాదాపూర్ పోలీస్ స్టేషన్లో ఒక క్రమశిక్షణ కలిగిన ఎస్సైగా ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తూ ఎన్నో కేసులలో ఆత్మస్థైర్యంతోపాటు, ఎంతో తెలివిగా చాకచక్యంగా వ్యవహరించడంతో మాదాపూర్ పోలీస్ స్టేషన్లో సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ గా ఉన్న సమయంలోనే 2012 వ సంవత్సరంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ గా పదోన్నతి పొందారు. సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ గా పదోన్నతి పొందిన తరువాత రాయదుర్గం పోలీస్ స్టేషన్లో డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ గా కూడా పనిచేసి ఎన్నో కేసులు లక్ష్య చేదనలో తన వంతు పాత్ర పోషించాడు. ఆయన పోలీసు శాఖలో చేస్తున్న సేవలకు గాను అప్పటి డీజీ మహేందర్ రెడ్డి సొంతంగా ఏర్పాటు చేసిన హాట్స్పాట్ ఎనాలసిస్ లో యాక్టివ్ గా పార్టిసిపేట్ చేసిన విజయ్ కుమార్ టీంకు 2019లో లక్ష రూపాయల రివార్డు రావడం ఆయనకు ఆయనే ఒక ప్రత్యేకత. ఆ తర్వాత రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్పోర్ట్ పోలీస్ స్టేషన్లో మూడు సంవత్సరాలు విధులు నిర్వహించి అనంతరం శంషాబాద్ స్పెషల్ బ్రాంచ్ ఆఫీసర్ గా కూడా తన విధులను పూర్తి కావించారు. శంషాబాద్ స్పెషల్ బ్రాంచ్ ఆఫీసర్ గా పని చేసిన తర్వాత గత సంవత్సరం 2024, జూన్ 30వ తేదీన షాద్ నగర్ పట్టణ సీఐగా బాధ్యతలు తీసుకొని సంవత్సరం పాటు ఎలాంటి మచ్చ లేకుండా ఉద్యోగ నిర్వహణను నిర్వహిస్తూ తనదైన శైలిలో ఎన్నో కేసులను పరిష్కరించి అందరి చేత శభాష్ అనిపించుకున్న మన పట్టణ సిఐ విజయ్ కుమార్ సంవత్సరం పూర్తి చేసుకున్న శుభ సందర్భంగా ఆయనకు ప్రత్యేక శుభాకాంక్షలు.**నేరస్తుల పాలిట విక్రమార్కుడు... అభాగ్యుల పాలిట ఆపద్బాంధవుడు**క్రమశిక్షణ కలిగిన సర్కిల్ ఇన్స్పెక్టర్ గా ఉద్యోగాన్ని నిర్వహిస్తూ, తన తోటి సహచరులను నిరంతరం చిరునవ్వుతో పలకరిస్తూ, తనను కలవడానికి వచ్చిన కక్షిదారులకు పూర్తి సమయం ఇస్తూ, ఎంతోమంది అభాగ్యులను వృద్ధాశ్రమాలలో చేరుస్తూ తనకంటూ ఒక ప్రత్యేకతను నిలుపుకున్న పట్టణ సీఐ విజయ్ కుమార్ కేసుల లక్ష్య చేదనలో కూడా అంతే కఠినంగా ఉండడంతో ఈ ఒక్క సంవత్సరంలోనే కొలిక్కిరాని ఎన్నో కేసులను, పది మర్డర్ కేసులను, రెండు మర్డర్ ఫర్ గైన్ కేసులను, దొంగతనం కేసులను, చైన్ స్నాచింగ్ కేసులను అత్యంత తక్కువ సమయంలో చేదించి ఉన్నతాధికారుల మన్ననలను పొందాడు, ఎన్నో రివార్డులు సొంతం చేసుకున్నాడు. ఆయన చాకచక్యంతో చేసిన కేసులలో వచ్చి రాగానే కమ్మదనం ఫామ్ హౌస్ లో జరిగిన మర్డర్ కేసును 38 గంటలలోపే చేదించడం, అలాగే దూస్కల్ చెరువులో మిస్సింగ్ కేసుగా నమోదయి మర్డర్ కేసుగా మారిన ఒక మహిళ శవం కేసును చేదించడం, శ్రీనివాస కాలనీలో ఒక ప్లాస్టిక్ మూటలో మహిళా శవం కేసును చేదించడం ఇలా ఎన్నో మర్డర్ కేసులలో తనకున్న సాంకేతిక నైపుణ్యాన్ని ఉపయోగించుకొని కేసులను పూర్తి చేసి నేరస్తులను జైలుకు పంపించడం ఆయనలోని ప్రతిభాపాటవాలకు అద్దం పడతాయి. రంగారెడ్డి జిల్లాలోని అత్యధికంగా సెల్ ఫోన్లు రికవరీ చేసి వాటిని తిరిగి సెల్ ఫోన్ యజమానులకు అందించిన ఘనత కూడా ఆయనదే. **మూర్తిభవించిన ఒక మానవతా మూర్తి మన పట్టణ సీఐ విజయ్ కుమార్** శంషాబాద్ లోని రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ పోలీస్ స్టేషన్లో పనిచేసినప్పుడు, ఆ తర్వాత శంషాబాద్ లోని స్పెషల్ బ్రాంచ్ ఆఫీసర్ గా పని చేసినప్పుడు ఎంతోమంది అభాగ్యులకు సొంతంగా చేయూతనిచ్చి ఎంతోమందిని వృద్ధాశ్రమంలో చేర్చడం ఆయనలోని మానవతా మూర్తికి నిదర్శనం. మొన్నటికి మొన్న మన షాద్ నగర్ పట్టణంలో కూడా ఒక వృద్ధ మహిళను ఆ మహిళ కుటుంబీకులే రైల్వే ప్లాట్ ఫామ్ పై విడిచిపెట్టి వెళితే విషయం తెలుసుకున్న మన పట్టణ సీఐ విజయకుమార్ వెంటనే స్పందించి లింగారెడ్డిగూడెం గ్రామ సమీపంలో కల ఎఫ్సీఎన్ వృద్ధాశ్రమం యాజమాన్యంతో మాట్లాడి ఆ వృద్ధ మహిళను అందులో చేర్పించడం ఆయనలోని గొప్ప మానవత్వానికి ఒక నిదర్శనం.**డ్రగ్స్ నిర్మూలన నా ధ్యేయం... డ్రగ్స్ రహిత సమాజం నా ఆశయం... పట్టణ సీఐ విజయకుమార్**డ్రగ్స్ రహిత సమాజాన్ని ఏర్పాటు చేయాలన్నదే ఆయన నిరంతర ఆశయం, డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణం కోసం నిరంతరం ప్రయత్నం చేసే పట్టణ సిఐ విజయ్ కుమార్ పట్టణంలోని ఎన్నో పాఠశాలలలో కళాశాలలో సమావేశాలు ఏర్పాటు చేస్తూ అందరిలో చైతన్యం తీసుకువస్తూ విద్యార్థిని విద్యార్థులు డ్రగ్స్ కు బానిసలు కాకూడదు అంటూ, డ్రగ్స్ సేవించడం వల్ల సమాజంలో అవినీతి పెరుగుతుందంటూ, కావున అందరూ డ్రగ్స్ కు దూరంగా ఉండాలంటూ విద్యార్థులకు ప్రేరణ కలిగిస్తూ ఎన్నో సమావేశాలు నిర్వహించడం ఆయనకు ఆయనే ఒక ప్రత్యేకం. క్రమశిక్షణ కలిగిన ఒక పట్టణ సీఐగా, ఎందరో అభాగ్యులను వృద్ధాశ్రమాలలో చేరుస్తున్న ఒక మానవతా మూర్తిగా, స్టేషన్కు వచ్చే కక్షిదారులకు చిరునవ్వుతో సమాధానాలు ఇచ్చే ఒక మంచి వ్యక్తిత్వం గల మనిషిగా, డ్రగ్స్ రహిత సమాజాన్ని చూడాలని ఒక సమాజ సేవకునిగా పట్టణంలో ఒక సంవత్సరం పాటు ఉద్యోగ నిర్వహణను పూర్తిచేసుకుని రెండవ సంవత్సరంలోకి అడుగుడుతున్న పట్టణ సీఐ విజయ్ కుమార్ కు శుభాభినందనలతో ప్రజా సాక్షి సలాం చేస్తుంది.

## ఎమ్మెల్యేను కలిసిన ట్రస్మా జిల్లా కమిటీ



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూలై 01:** తెలంగాణ రికగ్నైజెడ్ స్కూల్ మేనేజ్మెంట్ నూతనంగా ఎన్నికైన యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డినీ మంగళవారం స్థానిక క్యాంపు కార్యాలయంలో కలిశారు. జూలై రెండో శనివారం భువనగిరిలో నిర్వహించనున్న విద్యా సదస్సుకు ముఖ్యఅతిథిగా హాజరుకావాలని కోరారు. అనంతరం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శాసనసభ్యులు అనిల్ కుమార్ ని సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షులు మెరుగు మధు, జిల్లా అధ్యక్షులు పాలకూర వెంకటేశం, జిల్లా ప్రధాన కార్యదర్శి దాసరి శ్రీరాములు,కోశాధికారి పాండు, సలహా దారులు రంగా రావు, పట్టణ అధ్యక్షులు కాటా చిన్నప్ప, వివిధ పాఠశాలల కరస్పాండెంట్లు సింగన బోయిన సత్యనారాయణ, ప్రతికంఠం పూర్ణచందర్ రాజు, కాసుల వెంకన్న , చిన్నన్ సురేష్, తోటకూర యాదయ్య ,పోచంపల్లి చారి, తదితరులు పాల్గొన్నారు.

## కుల మతాలకు అతీతంగా పీర్ల పండుగ



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూలై 01:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం తూర్పుగూడెం గ్రామంలో పీర్ల పండుగను గ్రామ ప్రజలు అందరు కలిసి కుల మతాలకు అతీతంగా ఘనంగా నిర్వహిస్తూన్నారు.

## డాక్టర్స్ డే సందర్భంగా డాక్టర్స్‌కు శుభాకాంక్షలు

**- తెలిపి మొక్కలు బహుకరించిన హరిత మిత్ర అవార్డు గ్రహీత ధైద వెంకన్న**





**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో జూలై 1:** మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో మంగళవారం సివిల్ సర్జన్ ఆర్ఎంఓ ప్రభుత్వ హాస్పిటల్.డాక్టర్ జగదేశ్వర్.డాక్టర్ టి.కుమారస్వామి జనరల్ పిజిషన్ శుభాకాంక్షలు తెలిపి వారికి మొక్కలు బహుకరించారు. ఈ సంధర్భంగా వెంకన్న మాట్లాడుతూ దేవుడు తరువాతా మారో దేవుడిగా డాక్టర్ లను ఎక్కువగా నమ్ముతారు. ఎందుకంటే మనుషులను బ్రతికించడంలో డాక్టర్స్ పాత్ర వెలకట్టలేనిది అని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘమిత్ర కుటుంబ సభ్యులు ఆశన్న,కిరణ్,ఉస్మాన్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## లక్కిరెడ్డి పల్లి మార్కెట్ యార్డ్ చైర్మన్ అభ్యర్థిగా మద్దతు ఇవ్వండి

**- చింత పిచ్చలరామకృష్ణ గౌడ్**



**తొలి అక్షరం/రామాపురం జులై 01:-** లక్కిరెడ్డిపల్లి మార్కెట్ యార్డ్ చైర్మన్ అభ్యర్థిగా చింత పిచ్చలరామకృష్ణ గౌడ్‌పేరుమీద ఐవీఆర్ఎస్ కాల్స్ వస్తున్నాయి కావున ప్రతి ఒక్క టిడిపి కుటుంబ సభ్యులందరూనా పేరు మీద వచ్చినటువంటి నెంబర్ను నొక్కి నాకు మద్దతు తెలియజేయ వలసిందిగా గౌడ ప్రజలను కోరారు.

## లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తే చట్టరీత్యా కఠిన చర్యలు తప్పవు: కలెక్టర్ ఎం హనుమంతరావు

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూలై 01:** లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తే చట్టరీత్యా కఠిన చర్యలు తప్పవని నిబంధనలు అతిక్రమించిన వారిపై చట్టరీత్యా కేసులు నమోదు చేసి జరిమానా విధించడం జరుగుతుందని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ ఎం హనుమంత రావు హెచ్చరించారు. మంగళవారం రోజు జిల్లా కలెక్టర్ ఛాంబర్లో నిర్వహించిన జిల్లా అప్రోప్రియేట్ అథారిటీ కమిటీ పిసిపి ఎన్డిటి చట్టము సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లడుతూ గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్షల 1994 పిసి , పిఎన్డీటీ అమల్లోకి వచ్చింది అన్నారు. జిల్లాలో ఉన్న అన్ని స్కానింగ్ కేంద్రాలు విధిగా నిర్దేశించిన రూల్స్ ప్రకారము నిర్వహించాలని తెలిపారు. నిబంధనలు అతిక్రమించినట్లయితే స్కానింగ్ సెంటర్ల యొక్క రిజిస్ట్రేషన్ రద్దు చేయడం జరుగుతుందన్నారు. చట్ట ప్రకారం డాక్టర్లు సిబ్బంది, నిర్వాహకులు ప్రత్యక్షంగా కానీ పరోక్షంగా కాని చేసిన మొదటి తప్పుకు రూపాయలు పది వేలు జరిమానా, మూడు సంవంత్సరాలు జైలు శిక్ష రెండవ సారి తిరిగి తప్పు చేస్తే ఐదు సంవత్సరాలు జైలు శిక్ష 50 వేలు జరిమానా విధించబడుతుంది.లింగ నిర్ధారణ పరీక్షల నిషేధ చట్టము నిబంధనలు ఉల్లంఘించిన స్కానింగ్ సెంటర్లపై తీసుకోనున్న చర్యలపై, అవగాహన సదస్సులు నిర్వహించాలన్నారు. లింగ నిర్ధారణ ఫిర్యాదుల కోసం టోల్ ఫ్రీ నెంబర్ 8074261809 గల గోడ పత్రికను ఆవిష్కరించారు. అనంతరం డాక్టర్స్ డే సందర్భంగా కేక్ కట్ చేస్తూ డాక్టర్స్ అందరికీ డాక్టర్స్ డే శుభాకాంక్షలు తెలిపారు. ఈ సమీక్షా సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు, అడిషనల్ డిసిపి లక్ష్మి నారాయణ, జిల్లా వైద్య అధికారి మనోహర్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.




## ఆదివాసి కాంగ్రెస్ జాతీయ ఉపాధ్యక్షుడు తెలంగాణ రాష్ట్ర ట్రైకర్ చైర్మన్ తేజావత్ బెల్లయ్య పుట్టినరోజు

**● ఘనంగా నిర్వహించిన మూడావత్ రాంజీ నాయక్**



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూలై 01:** యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ గిరిజన ఆదివాసి ట్రైకా చైర్మన్ బెల్లయ నాయక్ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేసిన యాదాద్రి భువనగిరి జిల్లా గిరిజన ఆదివాసి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మూడావత్ రాంజీ నాయక్.వారు మాట్లడుతూ బెల్లయ నాయక్ బంజారా జాతి కోసం తన జీవితాన్ని ధారపోసిన మహానుభావుడు బెల్లయ్య నాయక్ అని అన్నారు. 1997లో ఎల్ హెచ్చ్ పీఎస్ ఉద్యమ సంఘం పెట్టి తండాలను గ్రామ పంచాయతీలుగా అయేంతవరకు సుదీర్ఘ పోరాటం చేసి తండా పంచాయతీలు సాధించారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మహేందర్ గౌడ్, ఆలేరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ విఠల్ నాయక్, మండల గిరిజన అధ్యక్షులు మన్యనాయక్, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు భూక్యా నరసింహ నాయక్,ఎల్ హెచ్చ్పిఎస్ మండల అధ్యక్షుడు భూక్య శ్రీకాంత్ నాయక్ ,మడోతు కుమార్ నాయక్, భూక్యా సీతారామ్ నాయక్, మూడావత్ హరి నాయక్, భూక్యా గోరియా నాయక్, మలోత్ నవీన్, మలోత్ వెంకటేశ్, భూక్యా దేవుసింగ్, మలోత్ రాజేందర్, భూక్యా వినోద్ లు పాల్గొన్నారు.

## కాంగ్రెసు పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూలై 01:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గంకు చెందిన రాష్ట్ర కాంగ్రెసు పార్టీ ప్రధాన కార్యదర్శి పల్లె శ్రీనివాస్ గౌడ్ వరంగల్లో జరిగిన కాంగ్రెసు పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పూర్తి కోసం పేద ప్రజలకు సిమెంట్ స్టీల్ ఇసుక గ్రానైట్ తాపీ మేస్త్రీలు సహకరించాలి: భువనగిరి ఆర్డీవో కృష్ణారెడ్డి

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూలై 01:** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి ఆర్డీవో కార్యాలయంలో మంగళవారం రోజు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం సంబంధించి రెవెన్యూ డివిజన్ అధికారి ఆర్డిఓ కృష్ణారెడ్డి సిమెంట్ స్టీల్ షాప్ లో యజమాన్యాలతో ఇటుకల గ్రానైట్ తాపీమేస్త్రిలతో సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. ఆర్టీవో కృష్ణారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాపకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పేద ప్రజల సొంతింటి కలలు నిజం చేయడం కోసం యాదాద్రి భువనగిరి డివిజన్ ప్రాంతంలోని భువనగిరి మండలంలో 743 మరియు పట్టణంలో 580 ఇండ్లను మంజూరు కావడం జరిగింది. ఇందిరమ్మ ఇండ్లను 100% పూర్తి చేయడం కోసం సిమెంట్, స్టీల్ షాప్ లో యజమానులు ఇటుక గ్రానైట్ తాపీ మేస్త్రీలతో వివిధ లబ్ధిదారులతో సమావేశం ఏర్పాటు చేసి పేద ప్రజలు ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకుంటున్న తరుణంలో మీ అందరి సహాయ సహకారాలు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఉండాలని వాళ్లపైన అధిక ధరలు పెంచి లబ్ధిదారులను ఆర్థిక భారం మోపడం చేయకూడదని గతంలో ఇందిరమ్మ ఇల్లు ప్రారంభం కాక ముందుకు ఇసుక ఒక్క టన్నుకు 1300



రూపాయలు ఉంటే ఇప్పుడు 1800 రూపాయల వరకు పెంచడం, గతంలో ఒక్క ఇటుక ధర ఆరు రూపాయలు ఉంటే ఇప్పుడు పది రూపాయల వరకు పెంచడం, గ్రానైట్ రాయి ఒక ట్రాక్టర్ కు 4000 రూపాయలు ఉంటే ఇప్పుడు 6000 పెంచడం, గతంలో సిమెంట్ ఒక్క బస్తా ధర 280 ఇప్పుడు 310 పెంచడం స్టీల్ కూడా గత ధరల కంటే ఎక్కువ ధరలు పెంచినందుకు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులపై పెను భారం కావడంతో లబ్ధిదారులు తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులకు గురి కావడం జరుగుతుంది. గతంలోని సిమెంటు స్టీలు ఇటుక గ్రానైట్ మేస్త్రీలు కూలీలు ఏ విధమైన ధరలు తీసుకున్నారో ఇప్పుడు కూడా ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకుంటున్న వాళ్లకు పాత ధరల ప్రకారమే తీసుకోవాలని ఆర్డిఓ షాపుల యజమాన్యాలను మరియు మెటీరియల్ సప్లై యజమాన్యాలను కోరడం జరిగింది. షాప్ యజమాన్యాలు మెటిరియల్ సప్లై యజమాన్యాలు సానుకులంగా స్పందించి ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మేము అన్ని విధాలుగా సహకరించి పాతధరల ప్రకారమే తీసుకొని ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో డి ఏ ఓ మందడి ఉపేందర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ రామలింగం, ఎంపీడీవో శ్రీనివాస్, ఎంపీ ఓ దినకర్, ఎస్సైలు లక్ష్మీనారాయణ, అనిల్ ,రాజకీయ పార్టీ నాయకులు, పిసిసి ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్, మాజీ కౌన్సిలర్లు పడిగెల ప్రదీప్, ఈరపాక నరసింహ, మాజీ సర్పంచ్ నానం కృష్ణ గౌడ్ మరియు సిమెంట్ స్టీల్ షాప్ ల యజమాన్యాలు, ఇసుక గ్రానైట్ ఇటుక మెటీరియల్ సప్లై యజమాన్యాలు పాల్గొనడం జరిగింది.

---

# రక్తదానం మనిషికి మనిషి చేసే మహోపకారం..

- షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్
- లయన్స్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో ఘనంగా డాక్టర్స్ డే
- రక్తదానం చేసిన పలువురు దాతలు, డాక్టర్లు

**తొలి అక్షరం/షాద్ నగర్, జులై 01:** మీరు చేసిన రక్తదానం ఎక్కడో ఒకచోట మరో ప్రాణాన్ని కాపాడుతుందని, ప్రతి రక్తపు చుక్క ఒకరి జీవితానికి, అతని కుటుంబానికి వెలుగునిస్తుందని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. మంగళవారం అంతర్జాతీయ డాక్టర్స్ డే ను పురస్కరించుకొని లయన్స్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో షాద్నగర్ పట్టణ ముఖ్యకూడలిలోని ఫంక్షన్ హాల్ లో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ముఖ్యఅతిథిగా హాజరై శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా రక్తదానం చేసిన పలువురు దాతలను ఆయన అభినందించి రక్తదాత సర్టిఫికెట్లను అందజేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... లయన్స్ క్లబ్ ఎన్నో సామాజిక సేవలు చేస్తుందని, ముఖ్యంగా రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేసి ఎంతోమందికి ప్రాణదానం చేస్తుందని ఆయన కొనియాడారు. ఒకరు రక్తదానం





చేయడం ద్వారా మరొకరికి ప్రాణం పోసినట్లు అవుతుందని, అందుకు లయన్స్ క్లబ్ తన వంతు కృషి చేస్తుందని ఆయన ప్రశంసించారు. డాక్టర్స్ డే రోజు ఇలాంటి కార్యక్రమం చేపట్టినా లయన్ క్లబ్ సభ్యులకు ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు. అదేవిధంగా డాక్టర్స్ డే ను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ డాక్టర్లు దేవుళ్లతో సమానమని వైద్యం కోసం వచ్చే రోగులకు సరియైన వైద్యం చేయాలని ఆయన సూచించారు. ఆ దేవుడు జన్మనిస్తే, ఈ డాక్టర్ పునర్జన్మనిస్తారని ప్రజలు నమ్ముతారని వారి నమ్మకాన్ని వొమ్ము చేయకుండా మెరుగైన వైద్యం అందజేస్తున్న ప్రతి డాక్టర్ కు డాక్టర్స్ డే సందర్భంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను అన్నారు. అనంతరం పలువురు డాక్టర్లను ఆయన శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు మదన్మోహన్ రెడ్డి, చెంది మహేందర్ రెడ్డి, శరత్ చంద్రబాబు, శివ నాగయ్య, కమ్మదనం సుధాకర్, నేతలు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ ఖాన్, స్థానిక వైద్యులు బండారు రమేష్, మాజీ మున్సిపల్ చైర్మన్ అగ్గనూరు విశ్వం, చెంది తిరుపతిరెడ్డి, ఇబ్రహీం, రఘు, బాలరాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

---

# రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో సన్మానం




**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో జూలై 1:** మహబూబాబాద్ జిల్లా రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో రైతులు, డాక్టర్స్,చార్టెడ్ అకౌంట్, దినోత్సవలు మూడు ఒకేరోజు రావడం చాలా అరుదైన ఘట్టం. మహబూబాబాద్ జిల్లా రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో రైతులని, డాక్టర్స్ ను, చార్టెడ్ అకౌంట్ లను షీల్డ్, శాలువా తో సన్మానించడం గొప్ప వరంగా భావిస్తున్నాం. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా శాంతన్ రామరాజు మాట్లాడుతూ ప్రపంచ దేశాలకు భారతదేశం దిక్సూచిగా శుశూతుడు ఆధునిక కాలంలో మొట్టమొదటి డాక్టర్ గా శాస్త్ర చికిత్సలు చేసి ప్రపంచ దేశాలకు ఆదర్శంగా నిలిచాడు. అలాంటి గొప్ప మహానీయుడు దినోత్సవం జరుపుకోవడం శుభ పరిణామం. భారత దేశ ప్రజలకు వ్యవసాయం ద్వారా ఆహారాన్ని సృష్టించింది రైతులు. ఆహారాన్ని పండించిన శ్రమజీవి కష్టజీవి వ్యవసాయ రంగానికి వెన్నెముక రైతులే. ఆ రైతుల దినోత్సవం, పండుగలాగా జరుపుకుంటున్నాం. భారతదేశ ఆర్థిక వ్యవస్థకు మూల స్తంభం అయిన చార్టెడ్ అకౌంట్ ఆర్థిక రంగానికి వెన్నుదండగా నిలుస్తుంది. రైతులు, డాక్టర్స్ చార్టెడ్ అకౌంట్స్ మూడు దినోత్సవాలు ఒకేసారి రావడం చాలా గొప్ప విషయం. రైతులను, డాక్టర్స్ ని,చార్టెడ్ అకౌంట్ సన్మానించి షీల్డ్, బొకేలు సత్కరించి సంస్థ రోటరీ క్లబ్. స్వచ్ఛంద కార్యక్రమాల ద్వారా రోటరీ క్లబ్ ఘనతను అభివృద్ధి చేయాలని ఈ సందర్భంగా కొనియాడారు. మహబూబాబాద్ జిల్లా రోటరీ క్లబ్ గ్రహీతలు. రైతు మార్నినేని రాములు, డాక్టర్స్ బండి మురళీధర్ రెడ్డి, మాలోతు రవీందర్, సాయి తేజ, చార్టెడ్ అకౌంట్ రాజ్ కుమార్, రోటరీ క్లబ్ జిల్లా లీడర్ వద్దుల సురేందర్ రెడ్డి, ప్రెసిడెంట్ వేమిశెట్టి కిషోర్ కుమార్, సెక్రెటరీ జంగాల విజయ్ కుమార్, ట్రెజరర్ రామరాజు శాంతన్,మాజీ అధ్యక్షుడు గూడూరు నాగేశ్వరరావు, తిరుమల నగేష్ కుమార్, బొల్లం శ్రీనివాస్, మైపాల్ రెడ్డి, గిరిధర్ గుప్తా, నాగేంద్రరావు, సత్యనారాయణ, సతీష్ రావు, నరసింహారావు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా డాక్టర్స్ డే



**తొలి అక్షరం/కాజీపేట జులై 1:** ఆల్ ఇండియా రిటైర్డ్ రైల్వే పెన్షనర్స్ అసోసియేషన్ సౌత్ సెంట్రల్ రైల్వే జోనల్ సహాయ కార్యదర్శి సిహెచ్ కొమ్మాలు ఆధ్వర్యంలో డాక్టర్స్ డే ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాజీపేట లోని రైల్వే పాలీ క్లినిక్ లో డాక్టర్లుగా పనిచేస్తున్న డా.నిరంజన్ రావు, డా.హరిబాబు డా. నరేందర్ హిర్వాని, డా. యాకూబ్, డా.ధీరజ్, డా. వినయ్ బాబు మరియు మాట్రిన్, రజియా బేగం లకు శాలువా మరియు పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కొమ్మాలు మాట్లాడుతూ డాక్టర్లుగా మీరు పెన్షనర్స్ కార్మికులకు వారి వారి కుటుంబాలకు చికిత్సలు చేయడం అమోఘమని అన్నారు. అలాగే మీరు అత్యున్నత పదవులు అందుకొని మరింత సేవలు అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జి.మేఘరాజ్, పి.రాజేశ్వర్ రావు, ఎండి అఫ్జల్, యాదగిరి సమ్మయ్య చంద్రమౌళి, సుభాష్, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# 9న జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

- భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు గొరిగె సోములు




**తొలి అక్షరం/రామన్నపేట జూన్ 1:** కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న కేంద్ర ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ జూలై 9న జరిగే దేశవ్యాప్త కార్మిక సమ్మెను జయప్రదం చేయాలని భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు గొరిగే సోములు పిలుపునిచ్చారు. రామన్నపేట పట్టణ భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో జరిగిన సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై సమ్మె జయప్రదం చేయాలని బుక్ లెట్ ను ఆవిష్కరించి అనంతరం మాట్లాడుతూ పోరాటాల ద్వారా సాధించుకున్న కార్మిక చట్టాలను కాలరాస్తూ నూతన నాలుగు లేబర్ కోడ్లను తీసుకొచ్చికార్మికుల హక్కుల్ని అరిస్తున్న బిజెపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా కార్మికులంతా సంఘటితంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. కార్పొరేట్లకు కొమ్ముగాస్తు పని గంటల్ని పెంచుతూ శ్రమను దోపిడీకి పాల్పడుతుందని వాపోయారు. జూలై 9న జరిగే దేశవ్యాప్త సమ్మెలో అన్ని వర్గాల కార్మికులు భవన నిర్మాణ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. భవన నిర్మాణ కార్మిక సంఘం పట్టణ అధ్యక్ష,కార్యదర్శులు రాసాల రమేష్, కొల్లూరు నాగరాజు, గోరిగ మల్లేష్, నూకల సైదులు, తరిగొప్పుల వెంకటరెడ్డి, బుడ్డా ప్రసాద్,అంకమ్మరాజు నాగరాజు, నాగరాజు తన్నీరు దుర్గారావు,తన్నీరు కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

# సలీం మృతితో కాశవారిగూడెంలో విషాదఛాయలు





**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూలై 01:** యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మండల పరిధిలోని బుజిలాపురం గ్రామంలో మంగళవారం రోజున కాశవారిగూడెం గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు కడిలను తీసే క్రమంలో జరిగిన ప్రమాదంలో యువకుడు మృతిచెందారు. పెద్ద బండను కడిల కోసం బ్లాస్టింగ్ చేసి తీసే క్రమంలో బడ్డ మీద పడి ఎస్కే సలీం(30)అక్కడికక్కడే మృతిచెందాడు. మృతునికి భార్య, ముగ్గురు పిల్లలు ఉన్నారు. సలీం మృతి వలన కాశవారిగూడెంలో విషాదఛాయలు అలుముకున్నాయి. మృతుని కుటుంబ సభ్యులు బంధువులు శోకసంద్రంలో మునిగిపోయారు.

# జర్నలిస్టు రాతలు రాస్తాడు కానీ తన తలరాతను రాసుకోడు

## - మిత్రమా....మన కోసం మనమే....

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూలై 01:** జర్నలిస్టు రాతలు రాస్తాడు కానీ.. తన తలరాతను రాసుకోడు. అక్షరం అక్షరం పేర్చి.. కాలమ్స్ కొద్దీ కథలు రాస్తుంటాడు. కాలం తన ముందు పడగవిప్పి నాట్యమాడేది మాత్రం గ్రహించడు.అద్భుతమైన హెడింగ్ పెడతాడు. లీడ్ రాస్తాడు. సూపర్ లీడ్ ఇస్తాడు.కానీ అంతే ఒద్దికగా.. ఓర్పుగా తన జీవితపు లీడ్‌ను ప్రిపేర్ చేసుకోడు.తన కన్నీటి కథను మనసులో దాచుకొని..ఎన్నో మానవీయ కథనాలను కండ్లకద్దుతాడు.తన నేపథ్యమెంత హృదయవిదారకంగా ఉన్నా సంఘటనలో చేరి..సన్నివేశంలో లీనమై హృద్యమైన కథనాలను అల్లుతాడు..శిలను చెక్కినట్లు చెక్కుతాడు. ఎందరికో స్ఫూర్తినిచ్చే అంశాలను.. విజయగాథలుగా మలుస్తుంటాడు. ఇంకెందరికో ఆదర్శంగా నిలిచే భావాలను..భావోద్వేగ పేరాలుగా పరుస్తుంటాడు. విజయం చేజారిన వారిని ఓదార్చి..తన పదబంధంతో ధైర్యమిచ్చి ఒడ్డుకు చేరుస్తాడు. అక్షరాలతోనే కాదు, తన పరిచయాలతోనూ.. అడిగినవారికి సాయం చేస్తాడు. అన్నా అని వస్తే హాస్పిటల్లో ట్రీట్మెంటిప్పిస్తాడు..కానీ తన ఆరోగ్యం గురించి పట్టించుకోడు.కాలేజీల్లో సీట్లిప్పిస్తాడు..కానీ బిడ్డకు స్కూల్లో ఫీజు రాయితీ ఇప్పించుకునే సాహసం చేయలేడు. తన నౌకరీ గ్యారెంటీ లేనిదే అయినా..ఏ సోర్సూలేని వాళ్లెందరికో ఔట్ సోర్సింగ్ నౌకరిప్పిస్తాడు. బయటకు గంభీరమే అయినా..లోపలేదో కనపడని ఒత్తిడుంటుంది.ఎవరితో చెప్పుకోరాని బాధేదో ఉంటుంది. ఎవరూ వెలికితీయని భయమేదో దాగి ఉంటుంది.అందుకే.. జర్నలిస్టు ఆత్మహత్య చేసుకుంటాడు.హత్య చేయబడతాడు.అకాల మరణం చెందుతాడు.పదిలో ఒకరిద్దరు లౌక్యమెరిగి సౌఖ్యంగా ఉంటున్నారు కానీ..చాలామంది చస్తూ బతుకుతున్నవాళ్లే.!

# ప్రథమ్ ఎడ్యుకేషన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జాబ్ మేళా విజయవంతం

## - నిరుద్యోగులకు సదవకాశం



**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో జూలై 1:** మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండల, కేంద్రం గ్రామ పంచాయతీ నందు మంగళవారం జాబ్ మేళా నిర్వహించడం జరిగింది. బయ్యారం గ్రామసెక్రెటరీ శ్రీధర్ ఆధ్వర్యంలో మహబూబాబాద్ జిల్లా ప్రథమ్ ఎడ్యుకేషన్ ఫౌండేషన్ జిల్లా కోఆర్డినేటర్ స్రవంతి సారథ్యంలో నిర్వహించారు. బయ్యారం మండలంలో గ్రామపంచాయతీ నందు జాబ్ మేళాలో 18 సంవత్సరాల నుండి 35 సంవత్సరాల యువతీ యువకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాబ్ మేళాలో గత ప్రథం ఎడ్యుకేషన్ ఫౌండేషన్ మహబూబాబాద్ జిల్లా కోఆర్డినేటర్ స్రవంతి మాట్లాడుతూ చదువు మధ్యలో ఆపేసి, ఫెయిల్ అయి కాలిగా ఉంటున్న వాళ్లు ఇలాంటి మంచి అవకాశాన్ని వినియోగించుకోవాలి, ఉచిత హాస్టల్ వసతి, ఉచిత శిక్షణ సుమారు రెండు నెలలు ఉంటుంది. అనంతరం శిక్షణ పూర్తి చేసిన వారికి 100% ఉద్యోగ అవకాశాలు ప్రథమ్ ఎడ్యుకేషన్ ఫౌండేషన్ ద్వారా కల్పిస్తున్నాం. వివిధ రకాల శిక్షణలో మరింత నైపుణ్యం మెరుగుపరుచుకోవచ్చు. అలాగే శిక్షణ అనతరం ఎన్.ఎస్.డి.సి వారి శిక్షణ సర్టిఫికెట్ కూడా ఇస్తారు అని వివరించారు. గ్రామ సెక్రెటరీ శ్రీధర్ మాట్లాడుతూ ఉచిత శిక్షణ 100% జాబ్ గ్యారంటీ ఇస్తున్నా ఈ ప్రథమ్ సంస్థ వారికి ధన్యవాదాలు. ఈ సంస్థలో ఉచిత శిక్షణ ఇచ్చే ఉద్యోగం ఇస్తున్నారు.ఆసక్తిగల బయ్యారం మండల యువతీ యువకులు కో-ఆర్డినేటర్ స్రవంతి కి సంప్రదించండి. ఈ జాబ్ మేళాలో అనివార్య కారణాలవల్ల పాల్గొనని వారు ఈ నెంబర్ కి 9063484855 సంప్రదించి నిరుద్యోగులు శిక్షణ చేసి ఉద్యోగం సంపాదించాలని కోరుకుంటున్నా. ఈ జాబ్ మేళాలో సుమారు 200 మంది పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.

# చింతపల్లి సదా లక్ష్మికి గ్లోబల్ ఐకాన్ ఎక్సలెన్స్ అవార్డు ప్రదానం

**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),జూలై1:** నల్లగొండ జిల్లాకు చెందిన ప్రముఖ సంఘ సేవకురాలు చింతపల్లి సదా లక్ష్మికి హైదరాబాద్‌లో "ఫ్రెండ్‌షిప్ మినిస్ట్రీస్" ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో "గ్లోబల్ ఐకాన్ ఎక్సలెన్స్ అవార్డు" అందజేశారు. రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఈ అవార్డును ప్రదానం చేశారు. సదా లక్ష్మి సమాజ సేవకు గాను ఈ ప్రతిష్టాత్మక పురస్కారం లభించింది.



# ఆయిల్ ఫామ్ సాగుకి రైతులు మొగ్గు చూపు

**• మండల ఏవోవినయ్ కుమార్**

**తొలి అక్షరం/నర్సింహులపేట జూలై 01:** వ్యవసాయ శాఖ ద్వారా ఆయిల్ ఫామ్ సాగు వలన రైతుకు మంచిగా గిట్టుబాటు అవుతుంది. మండల ఏవోవినయ్ కుమార్ అన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూమరియు మొదటి మూడు సంవత్సరాలు అంతర పంటలు కూడా సాగు చేసుకోవచ్చు, అని ప్రభుత్వం తరుపున వ్యవసాయ శాఖ ప్రచారం చేస్తున్నాము. నర్సింహులపేట మండలం రైతులు ఆయిల్ ఫామ్ సాగుకు మొగ్గు చూపుతున్నారు. ఇప్పుడు వున్న వాతావరణం పరిస్థితుల వలన పంట మార్పిడి చేయడం మంచిది. ఈ పంట సాగు వలన చీడ పీడలు తక్కువ, కోతుల వలన నష్టం ఉండదు, అన్ని భూములలో కూడా పండుతుంది. ఒక ఎకరం వరి కి వాడే నీరు ఆయిల్ ఫామ్ రెండు ఎకరాలకు ఉపయోగ పడుతుంది. నీటి అదా కూడా అవుతుంది. మరియు ఈ సంవత్సరం మిరప పంట వేసిన రైతులు గిట్టుబాటు ధర లేక తక్కువ ధరకు అమ్ముకున్నారు. మళ్ళీ మిరప పంట వెయ్యటానికి రైతులు ముందుకు రావటం లేదు దానికి బదులుగా ఆయిల్ ఫామ్ పంటను సాగుకి ముందుకి వస్తున్నారు. ఆయిల్ ఫామ్ సాగు చేసుకోవటం వలన నెల వారి ఆదాయం




వస్తుంది. 1)ఒక ఎకరాకు ఆయిల్ ఫామ్ సాగుకి కావలిసిన మొక్కలు -57 2)ఒక మొక్క ఖరీదు- 193/- రూపాయలు3) మొత్తం ఒక ఎకరాకు మొక్కల ఖర్చు- 11001 /-4) ప్రభుత్వం సబ్సిడీ -9861/-5) రైతు వాటా- 1140/-6) నిర్వహణ కర్చులు సంవత్సరం కి 4200/- రూపాయలు చొప్పున 16800/- (4సంవత్సరాలు )ప్రభుత్వం ఇంత పెద్ద మొత్తం లో రైతుకి సబ్సిడీ ఇస్తున్నపుడు రైతులు ముందుకు వచ్చి నీటి అవకాశం వున్న ప్రతి రైతు ఆయిల్ ఫామ్ సాగు చేసుకోవాలి అని కోరుచున్నాను మరియు ఆయిల్ ఫామ్ సాగు చేసే ప్రతి రైతుకి ప్రభుత్వం సబ్సిడీ మీద డ్రిప్ ఇరిగేషన్ కూడా ఇస్తుంది. SC, ST రైతులకి 100 శాతం సబ్సిడీ మరియు ఇతరులకు 90 శాతం సబ్సిడీ ప్రభుత్వం ఇస్తుంది. మరియు ఎవరు అయినా సన్న, చిన్న కారు రైతులు ఒక కుటుంబం లో 5 ఎకరాల కంటే తక్కువ ఉంటే వారికీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా కూడా ఖర్చు లేకుండా మొక్కలు వేసుకోవచ్చు. కావున, ఇంత మంచి అవకాశంన్ని సద్వినియోగ చేసుకోగలరు. ఎవరు అయిన ఆయిల్ ఫామ్ సాగు చేసుకోవాలి అంటే మీ క్లస్టర్ Aeoని సంప్రదిస్తే మీకు అన్ని వివరాలు చెపుతారు. ఈ రోజు నర్సింహులపేట గ్రామం లో వేముల దినేష్ రెడ్డి గారి 3.20 ఎకరాలు ఆయిల్ ఫామ్ సాగు ని పరిశీలించడం జరిగింది. ఈ రైతుకి ప్రతి 20 రోజులు ఒకసారి పంట కోత 2 టన్నుల దిగుబడి రావడం జరుగుతోంది. ఈ కార్యక్రమం లో మండల వ్యవసాయ అధికారి జి. వినయ్ కుమార్ , TG ఆయిల్ఫెడ్ ఫీల్డ్ ఆఫీసర్ అనిల్ మరియు రైతులు వేముల దినేష్ రెడ్డి ప్రభాకర్ రెడ్డి , అకుతోట నర్సయ్య, రామచంద్రయ్య మరియు ఇతర రైతులు పాల్గొన్నారు.



## వైద్యుల దినోత్సవం

**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో జూలై 1:** జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో జరిగిన డాక్టర్ల దినోత్సవ వేడుకలను జిల్లా కార్యాలయ సిబ్బంది జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో పనిచేస్తున్న ప్రోగ్రామ్ అధికారులను, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రవి రాథోడ్ ను ఘనంగా సన్మానించడం జరిగింది. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మాట్లాడుతూ భారత ప్రభుత్వం 1991లో జూలై 1ని జాతీయ వైద్యుల దినోత్సవంగా ప్రకటించిందని మంగళవారం ప్రఖ్యాత వైద్యుడు మరియు పశ్చిమ బెంగాల్ రెండవ ముఖ్యమంత్రి డాక్టర్ బిధాన్ చంద్ర రాయ్ జన్మదినాన్ని పురస్కరించుకొని జరుపుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారులు డాక్టర్ సారంగం, సుధీర్ రెడ్డి, లక్ష్మీనారాయణ, విజయ్, శ్రవణ్, జిల్లా డిప్యూటీ మాస్ మీడియా అధికారి కొప్పు ప్రసాద్, యన్ యచ్ యం నుండి నీలోహణ, ఆరోగ్య విద్యా బోధకులు రాజు,శారద, పురుషోత్తం, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## నేడు సిపిఐ పట్టణ 14వ మహాసభను జయప్రదం చేయండి

**• సిపిఐ 11, 12, తలారి వెంకటేశ్వర్లు శాఖ మహాసభల్లో సిపిఐ మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్... బి అజయ్ సారథి రెడ్డి పిలుపు**



**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో జూలై 1:** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ మహబూబాబాద్ సిపిఐ పట్టణ 14వ మహాసభ జులై 2 ఉదయం 10 గంటలకు స్థానిక జిల్లా కేంద్రంలోని పేరాల కట్టయ్య ఫంక్షన్ హాల్ (అమరజీవి దాస్యం రామ్మూర్తి ప్రాంగణం ) లో జరగనుందని, ఈ మహాసభకు పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. పట్టణంలోని 30 శాఖల మహాసభలు నిర్వహించుకుని నేడు పట్టణ మహా సభ నిర్వహించబోతున్నామని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ పట్టణ మహాసభల్లో ప్రజా సమస్యలపై చర్చించి పోరాటాలకు సిద్ధం చేస్తామన్నారు. రాబోవు 2025 మున్సిపాలిటీ ఎన్నికల్లో మెజార్టీ వార్డులు గెలవడానికి చర్చించి ముందుకు పోతామన్నారు. దేశంలో 100 సంవత్సరాలు కలిగిన ఏకైక పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ అన్నారు. భారత స్వాతంత్ర ఉద్యమంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట ఉద్యమంలో తెలంగాణ మలిదశ ఉద్యమంలో మానుకోట జిల్లా ఏర్పాటు ఉద్యమంలో అనేక ఉద్యమాలలో సిపిఐ చేసిన పోరాటాలు మరువలేను అని రానున్న కాలంలో సిపిఐని ఆదరించాలని ఈ మహాసభలలో పెరుగు కుమార్, దేశ పల్లి నవీన్, వెలుగు శ్రావణ్,ఆబోతు అశోక్, చిలువేరు వికాస్,ఐలయ్య, సూరయ్య, అన్వర్, జానీ,నరసమ్మ, రాంప్రసాద్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## సిగాసి కెమికల్ ఫ్యాక్టరీలో మరణించిన కుటుంబాలకు కోటి రూపాయలు ఎక్స్ గ్రేసీయా ఇవ్వాలి

**• నాణ్యత పాటించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించిన కెమికల్ ఫ్యాక్టరీని సీజ్ చేయాలి • ఐ కృష్ణ. ఐ ఎఫ్ టీ యు రాష్ట్ర నాయకులు, కామ్రేడ్ హలవత్ లింగన్న జిల్లా అధ్యక్షులు,కామ్రేడ్ పర్వత కోటేష్**




**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో జూలై 1:** సంగారెడ్డి జిల్లా పాశ మైలారం లో భవనం కూలి 37 మంది కార్మికులు మరణించారు మరి కొంత మంది కార్మికులు క్షత గాత్రులైనారు దీనికంతటికి ప్రభుత్వ నిర్లక్ష్యమే ప్రధాన కారణంగా భావించాలని అట్టి ఫ్యాక్టరీ పై అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని భారత కార్మిక సంఘాల సమాఖ్య ఐఎఫ్టియు రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా మంగళవారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని వివేకానంద సెంటర్ లో నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అనంతరం ఈ కార్యక్రమాన్ని నిర్దేశించి ఐ ఎఫ్ టి యు రాష్ట్ర నాయకులు కామ్రేడ్ హలవత్ లింగన్న జిల్లా అధ్యక్షులు పర్వత కోటేష్ లు మాట్లాడుతూ సంగారెడ్డి జిల్లాలోని సీగా సి కెమికల్ ఫ్యాక్టరీ లో 37 మంది కార్మికులు మరణించారు దీనికి ప్రధాన కారణం ఆ ఫ్యాక్టరీ పై అధికారుల పర్యవేక్షణ లేకపోవడమే నని తగిన జాగ్రత్తలు తీసుకోక పోవడం వలన 37 మంది కార్మికులు మరి కొంతమంది కార్మికుల క్షత గతులు కావడానికి ప్రధాన కారణం అయ్యారని అన్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి మరణించిన కుటుంబాలకు కోటి రూపాయలు ఎక్స్గ్రేషియా తో పాటు కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని ప్రమాదంలో గాయపడిన వారికి మెరుగైన వైద్య సౌకర్యం కల్పించాలని వారినీ ఆర్థికంగా ఆదుకోవాలని ప్రమాదానికి కారణమైన సిగా సి కెమికల్ ఫ్యాక్టరీ యాజమాన్యంపై క్రిమినల్ కేసులు పెట్టాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్ టీ యు జిల్లా ఉపాధ్యక్షులు ఎండి జబ్బర్, కోశాధికారి తెలబోయిన లక్ష్మయ్య, జిల్లా నాయకులు తెల బోయిన కృష్ణ, సురేష్, లింగన్న, జయశంకర్, వేణుగోపాల్,వెంకటేశ్వర్లు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రజాదర్బార్

**• ప్రజాపాలనతో ప్రభుత్వానికి ప్రజలకు మధ్య బంధం బలోపేతం • టియూఎఫ్ఐడిసి ఛైర్మన్ చల్లా నరసింహా రెడ్డి, • వివిధ వర్గాల ప్రజల సమస్యలకు వేదిక ప్రజాదర్బార్ • టిఎంఆర్ఈఐఎస్ ప్రెసిడెంట్, వైస్ ఛైర్మన్ ఫహీం ఖురేషి**



**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి. సైదులు),జూలై 1:** హైదరాబాద్లోని గాంధీ భవన్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రజాపాలన ప్రజాదర్బార్ కార్యక్రమానికి విశేష స్పందన లభిస్తోంది. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రజలు తమ సమస్యలను నేరుగా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లే అవకాశం కల్పించబడుతోంది. ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుండి పెద్ద సంఖ్యలో ప్రజలు గాంధీ భవన్కు వచ్చి తమ సమస్యలపై వినతులు సమర్పిస్తున్నారు. ఈ ప్రజాదర్బార్లో తెలంగాణ అర్బన్ ఫైనాన్స్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ (టియూఎఫ్ఐడిసి) ఛైర్మన్ చల్లా నరసింహా రెడ్డి,తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్ సొసైటీ (టిఎంఆర్ ఈఐఎస్) ప్రెసిడెంట్,వైస్ ఛైర్మన్ ఫహీం ఖురేషి పాల్గొన్నారు. ప్రజల నుంచి నేరుగా వినతు లను స్వీకరించిన వీరు వాటిని పరిశీలించి, సంబం ధిత అధికారులకు తక్షణమే సమస్యల పరిష్కారానికి ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... పేద ప్రజలు, నిరుద్యోగులు, చిన్న వ్యాపారులు, రైతులతో పాటు వివిధ వర్గాల ప్రజలు తమ సమస్యలను ప్రజాదర్బార్ ద్వారా ఉన్నతాధికారులకు తెలియజేయొచ్చని తెలిపారు. ప్రధానంగా భూ సమస్యలు, పెన్షన్లు, రేషన్ కార్డులు, గృహ నిర్మాణం, ఆరోగ్య సంరక్షణ, విద్యా సదుపాయాలు, మౌలిక సదుపాయాల కొరత వంటి సమస్యలపై అధిక సంఖ్యలో వినతులు అందుతున్నాయని వారు పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్రంలో ప్రజాపాలన కార్యక్రమం ద్వారా ప్రభుత్వం ప్రజలకు మరింత చేరువయ్యే ప్రయత్నం చేస్తోందని వారు అన్నారు. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని, వాటికి సత్వర పరిష్కార మార్గాలను కనుగొనడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం అని వారు స్పష్టం చేశారు. గాంధీ భవన్లో జరుగుతున్న ఈ ప్రజాదర్బార్ ప్రజల ఆశలను నిజం చేస్తుందని, వారి సమస్యలకు తక్షణ పరిష్కారం లభిస్తుందని వారు విశ్వాసం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి కార్యక్రమాలు కొనసాగించడం ద్వారా ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య మరింత మెరుగైన సంబంధాలు ఏర్పడతాయని వారు అభిప్రాయపడ్డారు.

# ఆయిల్ పామ్ సాగుతో అధిక ఆదాయం

**• ఆయిల్ పామ్ సాగుతో అధిక ఆదాయం పొందవచ్చని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్**

**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో జూలై 1:** మంగళవారం కురవి మండలం, బలపాల గ్రామంలో జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆయిల్ పామ్ ప్లాంటేషన్ మెగా మేళా లో జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ముఖ్య అతిది గా పాల్గొని ఆయిల్ పామ్ మొక్కలు నాటారు. ఈ సందర్భంగా జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ శాఖ అధికారి జినుగు మరియన్న మాట్లాడుతూ బోర్ల క్రింద ఆయిల్ పామ్, పండ్ల తోటలు, కూరగాయలు, పూలు, మల్బరీ, పలు రకాల ఉద్యాన పంటలు సాగు చేయాలని మార్కెట్ డిమాండ్ ఉన్న పంటల సాగు, ప్రత్యామ్నాయ పంటల సాగు గడప గడపకు ఆయిల్ పామ్ సాగు ఒక ఎకరానికి పామాయిల్ గెలల దిగుబడి పది టన్నులు ఒక ఎకరానికి లక్షకు పైగా ఆదాయం నెలనెలా స్థిరమైన ఆదాయం ఆయిల్ పామ్ తోనే సాధ్యం అని అన్నారు. మహబూబాబాద్ జిల్లాలో 8000 ఎకరాల పైగా పామాయిల్ సాగు అవుతుందని, 1350 ఎకరాలలో పామాయిల్ గెలలు దిగుబడి మొదలై ప్రతి రైతు ఎకరానికి లక్ష రూపాయల ఆదాయం పొందుతున్నారన్నారు. ఈ సంవత్సరానికి గాను 4500 ఎకరాల లక్ష్యం తో ఇప్పటి వరకు 663 ఎకరాలలో మొక్కలు నాటడానికి రైతులు అనుమతి పొందినారన్నారు.ప్రతి



రైతు పొలం గట్ల మీద, పొలం చుట్టూ, పెరట్లో, ఆయిల్ పామ్, పండ్ల తోటలలో అంతర పంటలుగా, డాబాల మీద, ఇంటి ముంగిట రోజువారి అవసరాల నిమిత్తం అన్ని రకాల కూరగాయలను సాగు చేసుకోవాలని, కూరగాయల సాగులో మేలైన యాజమాన్య పద్ధతులు, నూతన రకాల సాగు, ప్రోట్రేస్లలో నారు పెంపకం, ఎత్తు మడులు, మల్చింగ్, బిందు సేద్యం, ఫర్టిగేషన్, వేప పిండి, ఆముదం పిండి వాడకం, వేప నూనె పిచికారి చేయటం, పసుపు రంగు అట్టల వాడకం, సిఫారసు చేసిన ఎరువులు వాడటం, పందిరిపై కూరగాయల సాగు, ట్రెల్లిస్ మెథడ్ లో టమాటా సాగు మొదలైన పద్ధతులు పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు బజ్జూరి పిచ్చి రెడ్డి, బజ్జూరి ఉమా, యం. రమేష్, హనుమంత రావు, చంద్రారెడ్డి, , సహాయ వ్యవసాయ సంచాలకులు ఎ. శ్రీనివాస్, వ్యవసాయ అధికారి జి. నరసింహ రావు, ఉద్యాన అధికారి ఆర్. శాంతి ప్రియ, వ్యవసాయ విస్తరణ అధికారి లయ, టి. జి. ఆయిల్ ఫెడ్ క్షేత్ర సిబ్బంది నాగరాజు, జి. చంద్ర ప్రకాష్, కార్యాలయ సూపరింటెండెంట్ ఆర్. శ్రీనివాస రావు, గ్రామ పంచాయతీ కార్యదర్శి హరి మరియు బిందు సేద్య ప్రతినిది ఆగస్టిన్, కె. శంకర్ పాల్గొన్నారు.